

మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను

శ్రీచక్ర




ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509



సంపుటి 10 | సంచిక 163 | కర్నూలు | గురువారం జూలై 10 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా కుట్రలు

**వివిధ సంస్థలకు మెయిళ్లు పంపడంపై సిఎం సీరియస్**

**విచారణ జరిపిస్తామని కేబినేట్ భేటీలో వెల్లడి**



అమరావతి,జూలై9 (శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా వివిధ సంస్థలకు ఈ మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పెట్టుబడులు అడ్డుకునేలా వైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం నాడు అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ.. పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థకు మెయిల్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లల్లో పెట్టుబడులు పెట్టొ-ద్దంటూ ఏకంగా 200 దేశ, విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ మెయిళ్లు పెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీనే తమ పార్టీ సానుభూతిపరులతో ఈ మెయిళ్లు పెట్టించిందని సీఎంకు ఆధారాలు చూపించారు పయ్యావుల. తప్పులు చేసి.. ఆ తప్పులను ప్రత్యర్థుల మీదకు నెట్టేయడమనే కుట్రలను మొదటి నుంచి వైసీపీ అమలు చేస్తూనే ఉందన్నారు సీఎం. నిధులు రాకుండా తెర వెనుక అడ్డుకోవడం.. పథకాలు అమలు చేయడం లేదని ప్రజల్లో దుష్ప్రచారం చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా 200 కంపెనీలకు ఈ మెయిళ్లు పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పలువురు మంత్రులు కోరారు. దీనికి స్పందించిన సీఎం.. ఏపీ బ్రాండ్ దెబ్బ తీసేలా ఈ మెయిళ్లు పెట్టిన అంశంపై విచారణకు ఆదేశిస్తామన్నారు. మామిడి రైతుల విషయంలోనూ వైసీపీ ఇదే విధంగా తప్పుడు అంశాలను దుష్ప్రచారం చేస్తోందన్నా సీఎం. అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని ఈ సందర్భంగా పలువురు మంత్రులు గుర్తు చేశారు.

# మంత్రుల తీరుపై సిఎం చంద్రబాబు అసహనం

**బాగా పనిచేయకుంటే మాజీల జాబితాలో చేరుతారు**

**కేబినేట్ భేటీలో ఘాటుగానే హెచ్చరికలు**

అమరావతి,జూలై9(శ్రీచక్ర) : మరోమారు మంత్రులకు సిఎం చంద్రబాబు ఘాటుహెచ్చరికలు చేశారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలను పరిశీలించాలన్నారు. లేకుంటే మాజీలు కాక తప్పదన్నరు. ఈ మేరకు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ మంత్రులు.. ఇక రోజులు లెక్కపెట్టుకోండి అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై సరిగ్గా స్పందించ కున్నా.. కార్యకర్త, నాయకులకు గౌరవం ఇవ్వకున్నా.. మీ ప్లేస్‌లో కొత్తవారు వస్తారని మంత్రులకు స్పష్టం చేశారు. ఇక నుంచి మీరు 1995 సీఎంను చూస్తారని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో 12 అంశాలపై చర్చించారు. మంత్రులు ఎవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని కేబినెట్ భేటీ-లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే.. వెంటెనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయాలు చేస్తే కేవలం సబ్జెక్టు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం దుష్ప్రచారం ఎక్కువైందని, మహిళలపై అసభ్య పదజాలం మాట్లాడుతున్నారని మంత్రులకు సీఎం వివరించారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించాం అని సీఎం చంద్రబాబు చెప్పారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని ప్రశంసించారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో



విఫలమయ్యారన్నారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్‌లో సీఎం చంద్రబాబు స్వయంగా చదివి వినిపించారు. ఇండోసోల్‌కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే వైఎస్ జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండిపడ్డారు. వైసీపీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు సీఎం చెప్పారు.

# జగన్ రాజకీయ ర్యాలీలతో మోసం

**విధ్వంసకర రాజకీయాలకు పెట్టింది పేరు**

**మామిడిరైతులపై మొసలి కన్నీరు**

**ప్రభుత్వం అండగా నిలిచిన తరవాత డ్రామాలు**

**మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు**

అమరావతి,జూలై9(శ్రీచక్ర) : రైతుల పరామర్శ పేరుతో విధ్వంసకర ర్యాలీలు చేయడం జగన్‌కే చెల్లాయని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మామిడి రైతుల సమస్యలపై రాజకీయం చేయడం జగన్‌కే చెల్లిందన్నారు. కర్నాకటలో 16 కి కిలో కొంటున్నారని అనడం పచ్చి అబద్ధమని అన్నారు.బంగారుపాళ్యంలో హెలీప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా రావడంపై మండిపడ్డారు. హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారన్నారు. సీఎంగా పని చేసిన వ్యక్తి ఈ సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. ముందు వేసుకున్న ప్లాన్ ప్రకారమే ర్యాలీలు చేస్తున్నారన్నారు. పోలీసులు, విలేకరులపైనా దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రివర్గం సమావేశం అనంతరం సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని



సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రాబోయే సమస్యలను ముందే ఊహించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం. ప్రభుత్వం తరఫున కిలోకు రూ.4 సాయం చేస్తామని చెప్పాం. అన్నమయ్య జిల్లాలో 99శాతం కొనుగోలు చేశాం. చిత్తూరు జిల్లాలో 80శాతం కొనుగోలు జరిగింది.. ఇంకా కొంటున్నాం అన్నారు. కావాలనే జగన్ మామిడి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను ఆదుకున్నాక ఇప్పుడు పర్యటనలు చేయడం సరికాదు. ఐదేళ్ల పాటు ఎవరినీ పరామర్శించకుండా మమ్మల్ని అడ్డుకున్నారు. రైతుల సమస్య పరిష్కరించాలన్న ఆలోచనే జగన్‌కు లేదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారు. రాష్ట్రానికి పెట్టు-బడులు రాకుండా చూడటమే జగన్ ఉద్దేశంగా కనబడుతోంది. ముందుకెళ్లిన కారు వెనక్కి రావడం.. పక్కకు రావడం అంతా ఓ ఎ÷-లాన్. చిత్తూరు జిల్లా రైతు ప్రకాశ్‌రెడ్డి తోటలోని మామిడిని ముందే అమ్మేశారు.

# మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

**కనీస ధరలు చెల్లించకుండా మోసం**

**ఏ పంటకూ గిట్టుబాటు ధరలు రావా**

**రైతులు రాకుండా ఆంక్షలు విధించడమేంటి**

**బంగారుపాళ్యం పర్యటనలో మండిపడ్డ జగన్**


చిత్తూరు,జూలై 9( (శ్రీచక్ర) ):మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని.. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. చిత్తూరు పర్యటనలో భాగంగా బంగారపాళ్యంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మొహరించి, రైతులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి



వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు- ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వరి, పెసర, జొన్న.. చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని.. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న. ఎందుకు ధర లేదు? అని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తు చేశారు. కొనుగోళ్లలో ఎందుకంత జాప్యం? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.. 'ఏటా మామిడి కొనుగోలు ఉంటు-ంది. దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలి. కానీ, ఆ పని ఎందుకు చేయలేదు? జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయడంతో.. మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తింది. దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయి. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి. కానీ రైతులకు ధర రావడం లేదు. నిజంగా ఆ ధరకు ఎంత పంట కొన్నారు. కానీ, ఈ ప్రభుత్వం కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారు.

# చిన్నారి అన్వితను ఆదుకోండి

**దాతల సాయం కోసం ఎదురు చూస్తున్న తల్లితండ్రులు**



విజయవాడ, జూలై 9 ( శ్రీచక్ర): విజయవాడ చిట్టినగర్ కు చెందిన స్పందన కుమార్, శిరీష దంపతుల కుమార్తె అయిన అన్విత గత రెండు సంవత్సరాలుగా గుండె జబ్బుతో బాధపడుతుంది. గత నెలలో జబ్బు తీవ్రతను గురించి పద్మవతి హస్పటల్ వారు చెన్నైలోని ఎంజిఎం హస్పటల్ కూ వెళ్ళమని సూచించారు . ఆ చిన్నారి అన్వితకు గుండె వైఫల్యం చెందిదని గుండే మార్పిడిచేయాలి దానికి అయ్యే ఖర్చు రూ . 55 లక్షల అని చెప్పారని అన్నారు. మంత్రిలోకేష్‌నికూడ కలవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి తో కలసి చెబుతామని అన్నారని తెలిపారు.ఈ నెల ముడోవారం లోపల హస్పటల్ కు చేర్పించాలని కోరారు . లేని పక్షంలో హార్ట్ నుంచి కిడ్నీ, లివర్,తదితర అవయవాలు వైఫల్యం చెందుతాయని బోరున విలపించారు. మీ బిడ్డగా భావించి మిరిచ్చే సహాయం కొద్దిగా అయిన ఫరవలేదని, తోచిన సహాయం చేయాలని కోరారు .వారి ఫోన్ నంబర్ 9154843221

# వరదనీటి ఉపయోగం కోసమే పట్టిసీమ

**వృధా గోదావరి జలాల వినియోగంతో సస్యశ్యామలం**

**రాష్ట్ర ఆర్థిక స్థితిని గాడిలో పెడుతున్న సిఎం చంద్రబాబు**

**గోదావరి సంగమం వద్ద జలహారతి ఇచ్చిన మంత్రినిమ్మల**

విజయవాడ,జూలై9(శ్రీచక్ర) : కృష్ణా- గోదావరి జలాల పవిత్ర సంఘమం దగ్గర రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జలహారతి ఇచ్చారు. వెంటిలేటర్ మీద ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయూ లోకి తీసుకొచ్చి కోలుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ మెరుగైన పాలన అందిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కూడి కాలువ ద్వారా కృష్ణా నదిలోకి వచ్చిన గోదావరి జలాలకు ఇబ్రహీం పట్నం పవిత్ర సంఘమం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.గోదావరి నదిలో ప్రతి సంవత్సరం 3 వేల టీఎంసీలు నీరు వృథాగా సముద్రంలోకి కలసిపోతుంది.ఆ వరద నీటిని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయ్యేలోగా ఆ ఫలాలు కొంతమేర అయినా అందించాలనే ఆలోచనలో భాగంగానే నాడు చంద్రబాబు నాయుడు పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఐతే అప్పుడు 2014-19 లో ప్రతిపక్షంలో ఉన్న జగన్ మోహన్



రెడ్డి అసెంబ్లీలో పట్టిసీమ కాదు, ఇది ఒట్టి సీమ అని ఏద్దేవా చేశారు అని అన్నారు. అలాంటి పట్టిసీమే కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఉపయోగపడిందని అన్నారు. పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఉపయోగించుకోవడం ద్వారా, కృష్ణా నది ఎగువన శ్రీశైలం బ్యాక్ వాటర్ ను రాయలసీమ కు ఉపయోగించుకోవడం జరుగుతోందని తెలిపారు. గతేడాది రాయలసీమ లో ఏ రిజర్వాయర్‌లో చూసినా 90 నుండి 95 శాతం నీటి సామర్థంతో నీటిని నిల్వ చేయగలిగాం అని ఇది చంద్రబాబు గారి ముందు చూపు,వాటర్ మానజ్మెంట్ ద్వారానే సాధ్యమైందన్నారు. పట్టిసీమ ద్వారా 2014 -19 లో 263 టీ-ఎంసీ ల గోదావరి జలాలు కృష్ణా నదిలోకి ఎత్తిపోశాము. ఇది శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం కంటే కూడా ఎక్కువ. అదేవిధంగా ఇప్పటివరకు 428 టీ-ఎంసీ ల నీటిని తరలించాం.

# సంపాదకీయం

## ప్రాజెక్టు విష్ణుతో ఆర్థిక స్వావలంబన

ఆర్థిక వ్యవస్థలో జర్మనీ దేశాన్ని పక్కన పెట్టాం. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం. భవిష్యత్ కాలంలో చైనాను అధిగమించబోతున్నాం. అమెరికాకు దగ్గరగా వెళ్లబోతున్నాం.. ఆర్థికంగా ఎదగడం మాత్రమే కాదు.. రక్షణ పరంగా కూడా అంతే స్థాయిలో వృద్ధిని సాధించబోతున్నాం. ఇదేదో అడ్డగోలుగా చెబుతున్న మాట కాదు. సరదాగా చేస్తున్న వ్యాఖ్య అంతకన్నా కాదు. ఇటీవల పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ తర్వాత మన సైనిక సామర్థ్యం.. మన ఆయుధ సామర్థ్యం.. ప్రపంచానికి తెలిసింది. ముఖ్యంగా యుద్ధ విమానాలను వాడటంలో మనం ఉపయోగిస్తున్న సాంకేతికత ప్రపంచానికి సరికొత్తగా కనిపించింది. అయితే దీనిని ఇక్కడితోనే ఆపివేయాలని భారత ప్రభుత్వం అనుకోవడం లేదు. ఈ సాంకేతికతను మరింత అభివృద్ధి చేసుకోవాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థను భారతదేశం నిర్మించుకుంటున్నది. ఇప్పటికే డిఆర్డిఓ అత్యంత ఆధునికమైన ఆయుధాలను తయారు చేస్తున్నది. వచ్చే ఐదు సంవత్సరాలలో వివిధ రకాల 12 హైపర్ సోనిక్ యుద్ధ క్షిపణులు సిద్ధమవుతున్నాయి. ఇవి దాడి చేయడం మాత్రమే కాదు.. శత్రు దేశాల రక్షణ సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. ప్రాజెక్టు విష్ణు లో భాగంగా డిఆర్డిఓ ఈ మిషన్ చేపడుతోంది.. డిఆర్డిఓ చేపడుతున్న మిషన్ లో హైపర్ సోనిక్ గ్లైడ్ వెహికల్, హైపర్ సోనిక్ క్రూజ్ మిస్సైల్స్, హైపర్ సోనిక్ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్ ఉన్నాయి. దాడిలో అత్యంత వేగవంతమైన సామర్థ్యం.. అత్యంత ఆధునికమైన సాంకేతిక పరిజ్ఞానం వీటిలో ఉపయోగిస్తున్నారు. వీటి ద్వారా శత్రువులను అత్యంత బలంగా ఎదుర్కోవడం.. వెంటనే తుద ముట్టించడం వీటి లక్ష్యమని నిపుణులు చెబుతున్నారు.సరిగ్గా ఏడాది క్రితం డిఆర్డిఓ హైపర్ సోనిక్ మిస్సైల్ పరీక్షను అత్యంత విజయవంతంగా నిర్వహించింది. ఈ ప్రయోగం ద్వారా దేశ స్క్రామ్ జెట్ ఇంజన్ అభివృద్ధిలో ఇది కీలకమైన రాయిగా నిలిచింది.. అంతేకాదు ఈ వ్యవస్థలను అభివృద్ధి చేసి చైనా, రష్యా, అమెరికా స్థాయిలో భారత్ నిలిచింది. లాంగ్ రేంజ్ హైపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ కెపాసిటీ ఉన్న మోస్ట్ పవర్ఫుల్ కంట్రీస్ లో మన దేశం ఒకటిగా నిలిచింది. ధ్వని కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణించే కెపాసిటీ ఉన్న ఆయుధాలను హైపర్ సోనిక్ అని పిలుస్తుంటారు. ఇలాంటి క్షిపణులను అడ్డుకునే వ్యవస్థ ప్రస్తుతం ప్రపంచంలో ఏ దేశం వద్ద లేదు. అయితే ఇటువంటి అత్యాధునిక హైపర్ సోనిక్ వెపన్స్ ను డిఆర్డిఓ డెవలప్ చేస్తోంది. వీటిని ఆర్మీ, నేవి, వాయు సేన కోసం డెవలప్ చేస్తోంది.ఇందులో ఫస్ట్ టైం ఎక్స్టెండెడ్ ట్రాజెక్టరీ లాంగ్ రేంజ్ హైపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ ను డిఆర్డిఓ డెవలప్ చేస్తోంది. స్క్రామ్ జెట్ ఇంజన్ తో మాక్- 8 స్పీడ్ ను రీచ్ అయ్యే విధంగా దీనిని డెవలప్ చేస్తున్నారు. ఇది 2,500 కిలోమీటర్ల వరకు ఉన్న టార్గెట్ లను చేజ్ చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు 2030 కల్లా వీటిని మన ఆర్మీలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఆయుధాలు మన ఆర్మీకి ఐదు సంవత్సరాల కాలంలో అందుబాటులోకి వస్తాయి. ఇవన్నీ కూడా మన దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాయి. అప్పుడు శత్రు దేశాలు మన మీద దాడి చేయాలంటే ఆలోచిస్తాయి. అంతేకాదు బలమైన దేశాల కంటే మనమే ముందు వరుసలో ఉంటాం. అన్నిటికంటే ముఖ్యంగా రక్షణ వ్యవస్థలో అమెరికాతో సమానంగా ఉంటాం. భారత్ ఒకప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉండేది. కానీ, ఇప్పుడు ఎగుమతిచేసే స్థాయికి ఎదిగింది. నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక రక్షణ ఎగుమతులు గణనీయంగా పుంజుకున్నాయి. గత దశాబ్దంలో దాని రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగి, 2024?25 నాటికి రూ.23,622 కోట్లకు చేరాయి. పాకిస్తాన్, చైనా, టర్కీల భౌగోళిక రాజకీయ ఒత్తిడి, అమెరికా ఆయుధ సరఫరా ఖాళీలు, ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల్లో రక్షణ ఒప్పందాలపై దృష్టి ఈ విజయానికి దోహదపడ్డాయి.భారత రక్షణ ఎగుమతుల విలువ 2013?14 నాటికి రూ.686 కోట్లు ఉండగా, 2024?25 నాటికి రూ.23,622 కోట్లకు చేరాయి, ఇది 34 రెట్ల వృద్ధిని సూచిస్తుంది. 2014 నుంచి అమలులో ఉన్న మేడిన్ ఇండియా కార్యక్రమం దేశీ ఆయుధాలను, డ్రోన్‌లను సమర్థవంతంగా గుర్తించే సామర్థ్యం, ఎలక్ట్రానిక్ జామింగ్ వ్యూహాలను నిరోధించే లక్షణం పెంచింది. ఈ రాడార్‌ను సుఖోయ్?30ఎంకేఐ, రఫేల్, తేజస్ వంటి యుద్ధవిమానాలతో అనుసంధానం చేసే అవకాశం ఉంది.అజర్‌బైజాన్?ఆర్మేనియా మధ్య నాగోర్నో?కరాబాఖ్ సంఘర్షణలో అజర్‌బైజాన్‌కు టర్కీ, పాకిస్తాన్ మద్దతు ఇవ్వడంతో, భారత్ ఆర్మేనియాకు ఆకాశ్?1ఎస్, పినాకా రాకెట్ లాంచర్లు, స్వాతి రాడార్లు వంటి ఆయుధాలను సరఫరా చేస్తోంది. ఈ సహకారం అజర్‌బైజాన్ యొక్క సైనిక ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ, టర్కీ, పాకిస్తాన్‌లపై పరోక్షంగా ఒత్తిడి కలిగిస్తోంది. ఇదే సమయంలో 2025లో మోదీ సైప్రస్ సందర్శన, టర్కీ నియంత్రిత ఉత్తర సైప్రస్‌కు వ్యతిరేకంగా బలమైన దౌత్య సందేశాన్ని ఇచ్చింది. సైప్రస్ భారత్ యొక్క భౌగోళిక రాజకీయ వ్యూహంలో మధ్యధరా, యూరోపియన్ మార్కెట్లకు గేట్‌వేగా మారుతోంది.చైనా?తైవాన్ సంఘర్షణ నేపథ్యంలో, భారత్ తైవాన్‌తో సంబంధాలను బలోపేతం చేస్తోంది. అమెరికా మద్దతు తో, రక్షణ తయారీ, ఎగుమతులపై దృష్టి పెట్టేలా చేశాయి. మోదీ విదేశీ పర్యటనలు గ్రీస్, ఆర్మేనియా, సైప్రస్, తైవాన్‌లతో రక్షణ ఒప్పందాల ద్వారా భారత్ యొక్క భౌగోళిక రాజకీయ ప్రభావాన్ని పెంచాయి.

# సుపరిపాలన కాదు.. రౌడీ పాలన..

-చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ పేరుతో క్యూర్ కోడ్..
-ఐదు సార్లు కాదు ఎప్పటికీ మేమే గెలుస్తాం
-మంత్రాలయం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ధీమా
-ముఖ్య అతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి హాజరు






మంత్రాలయం, జూలై 9(శ్రీచక్ర) : చంద్రబాబు పాలనలో సుపరిపాలన కాదు రౌడీ పాలన అని మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ,మంత్రాలయం నియోజకవర్గంలో మా కార్యకర్తలే నా బలం అని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నా నియోజకవర్గ ప్రజలకు అండగా వుంటామన్నారు. నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తల అండ ఉన్నంత వరకు ఐదు సార్లు కాదు ఎప్పటికీ మేమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి , జిల్లా అధ్యక్షురాలు శశికళ గారు మాట్లాడుతూ, ఏడాది పూర్తయినా, అభివృద్ధి,సంక్షేమం శూన్యం కూటమి పాలనలో అంతా చీకట్లు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల జీవితాల్లో చీకట్లు నింపిందని మండల స్థాయిలో నాయకులు గ్రామాల్లో పర్యటించి సీఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. రెడ్ బుక్ కు భయపడేది లేదు అని రెడ్ బుక్ లను ఎన్నో చూసి రాజకీయాల్లో కొనసాగుతున్నామని,వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు ఇలాంటి బుక్ లు అమలు చేసి ఉంటే టీడీపీలో ఎవరూ ఉండేవారు కాదన్నారు.ఈ విషయం సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ లకు కూడా బాగా తెలుసునన్నారు.అబద్దాలతో పాలన కొనసాగించడంప్రజలను మోసం చేయడమే చంద్రబాబు ప్రభుత్వం అని,గత వైఎస్సా ర్సీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి పేదల ఇళ్లకు నవరత్నాలు చేర్చారన్నారు. అనంతరం 'చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' పేరుతో క్యూర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు.స్మార్టు ఫోన్ ద్వారా కూటమి ఇచ్చిన హామీలు ఎన్ని.. ఎగ్గొట్టినవి ఎన్ని.. అనేది చూసుకునే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు వై సీతారామిరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కంపాడు పురుషోత్తం రెడ్డి,మంత్రాలయం మండల వైసీపీ కన్వీనర్ భీమిరెడ్డి, విశ్వనాథ రెడ్డి,కోసిగి మురళి రెడ్డి, అడ్వకేట్ గురురాజ రావు, రాష్ట్ర,జిల్లా,నియోజవర్గ,మండల,గ్రామాల, అన్ని విభాగాల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవనాల నిర్మాణానికి స్థలం పరిశీలన

- సబ్ కోర్టు, అడిషనల్ కోర్టు మంజూరు,
- ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి వెల్లడి,





ఎమ్మిగనూరు, జులై, 9 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరుకు సబ్ కోర్టు, అడిషనల్ కోర్టు మంజూరు కావడంతో భవనాల నిర్మాణానికి న్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి బుధవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జ్యూడిషల్ వ్యవస్థ అత్యంత ముఖ్యమైనదని, శాశ్వత భవనాలు నిర్మాణానికి మూడు చోట్ల స్థలాలు పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాడు నా తండ్రి మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి ఏర్పాటు చేసినటువంటి కోర్టు నేటి వరకు కొనసాగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీదుల్లా, సీనియర్ న్యాయవాదులు లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, న్యాయవాదులు రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బీవీ






ఎమ్మిగనూరు, జూలై, 9( శ్రీ చక్ర ) నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన టీడీపీ నాయకులు తెలుగు భీమన్నతో పాటు గువ్వలదొడ్డి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కనకవీడు గ్రామానికి చెందిన చిన్న నరసింహులు వారి మృతదేహాలకు ఎమ్మెల్యే డాక్టర్ వీ.జయనాగేశ్వర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల కోసం వారికి ఆర్థికసాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి రూ.866 కోట్లు : యార్లగడ్డ

గన్నవరం : గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అధ్వాన్నంగా మారిన రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.866 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా గన్నవరం మండలం గోపవరపు గూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజుపాలెం గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని, గన్నవరం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల అమలుతీరును లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తాము అధికారం చేపట్టే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా రహదారులన్నీ ఛిద్రమై గుంటలుగా మారడంతో పాటు కొన్నిచోట్ల చేపల చెరువులను తలపించే రీతిలో ఉన్నాయని, ఈ అధ్వాన్న రహదారులతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతులకు, పూర్తిగా దెబ్బతిన్న వాటిని పునర్నిర్మించేందుకు రూ.866 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ. 20.76 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇప్పటికే తల్లులు ఖాతాలో నిధులు జమ అయినట్లు గుర్తు చేశారు.


### ప్రజా రంజక పాలన చంద్రబాబుకే సాధ్యం వరదయ్యపాలెం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో...టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డికలిసి ఉంటే కలదు సుఖం.కలిసి కట్టుగా అభివృద్ధికి కృషి చేద్దాం



వరదయ్యపాలెం,జులై 9(శ్రీచక్ర)వరదయ్యపాలెం మండలం ఇందిరానగర్ గ్రామంలో ఓ ప్రయివేట్ కల్యాణ మండపం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.టీడీపీ మండల అధ్యక్షులు పి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై,కూటమి పాలనలో అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి కనబడుతుందని వ్యాఖ్యానించారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడాది సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మాట్లాడారు.అందుతున్న సంక్షేమం,జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు.అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లే సత్తా ఒక్క చంద్రబాబుకే సాధ్యమని ఆయన అన్నారు.ఒకేసారి 4 వేల పెన్షన్ పెంచడం,ఉచితంగా గ్యాస్ సిలిండర్లు,ఒకేసారి 67 లక్షల మందికి 13 వేలు తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతుందని,ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు.సత్యవేడు నియోజవర్గలో విద్య, వైద్యం, ఉపాధి, నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని,వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజవర్గం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ మీట్‌ను జయప్రదం చేయండి

**మీ పిల్లల భవిష్యత్ కోసం, తల్లిదండ్రులు మీటింగ్ లో పాల్గొనండి : సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు**



సత్యవేడు, జూలై 09(శ్రీచక్ర):పిల్లల విద్యా ప్రగతికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని,ఈ దిశగా నిర్వహించే మెగా పేరెంట్స్ మీట్ ను విజయవంతం చేయాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వ చర్యలకు తోడు,తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసర మని ఆయన పేర్కొన్నారు.పిల్లల విద్య, అభిరుచి, ప్రవర్తనపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చర్చించుకునే ఈ సమావేశంలో పాల్గొనడం వల్ల విద్యార్థుల భవిష్యత్ దిశగా స్పష్టత ఏర్పడుతుందన్నారు. స్థానికంగా నిర్వహించే ఈ సమావేశానికి తల్లిదండ్రులు తప్పక హాజరై, తమ అభిప్రాయాలు పంచుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో జయప్రదంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాల పంపిణీ ప్రజల చెంతకు నాయకులు

వరదయ్యపాలెం,జూలై 9(శ్రీచక్ర)టీడీపీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "సుపరిపాలన లో తొలి అడుగు" కార్యక్రమం వరదయ్యపాలెం మండలంలో ప్రారంభమైంది.టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి, వరదయ్యపాలెం టీడీపీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జి నిర్మల్,బూత్ ఇంచార్జి సుదర్శనం రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి ఇందిరానగర్ కాలనీ లో ఇంటింటికి కరపత్రాలు పంచిపెట్టారు.ఇందులో భాగంగా కరపత్రాలు పంపిణీ చేసి ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తొలి రోజు గ్రామము లో వెళ్లిన నాయకుల దృష్టికి స్థానిక సమస్యలు బహిర్గతమయ్యాయి. గ్రామస్థులు పారిశుద్ధ్యం లోపం,మంచినీటి సరఫరాలో అంతరాయం,రోడ్ల దుస్థితి,బుట్టలు అల్లే వారి చేతి వృత్తుల సమస్యలను నాయకులు ముందుంచారు.ప్రజలు తమ సమస్యలను తెరపైకి తీసుకురావడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.నాయకులు వెంటనే స్పందించి సంబంధిత శాఖలకు సమాచారం చేరవేసి, సమస్యలు పరిష్కారం కొఱకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక నాయ కులు ప్రజల అభ్యర్థనలు ప్రభుత్వానికి తెలియజేస్తామని,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు కేవలం ఒక కార్యక్రమం కాదు,ప్రతి ఇంటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వపు సంకల్పాన్ని ప్రతిబింబించే ఒక చైతన్య యాత్ర" అని వారు తెలిపారు.ఈ విధంగా "ఇంటింటికి సుపరిపాలన" తొలి దశ నుండే ప్రజల భాగస్వామ్యం, సమస్యల గుర్తింపు, పరిష్కారం కొఱకు సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ విభాగాల నాయకులు,మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు



# ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర కీలకం

## కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు






కర్నూలు, జూలై 9 (శ్రీచక్ర): ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర చాలా కీలకమైందని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం స్థానిక ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బీఎల్‌లోలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్‌చే ఎన్నికల నిర్వహణపై బీఎల్‌వోలకు శిక్షణ ఇస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బీఎల్‌వోలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం నుండి 6 రోజులపాటు బీఎల్‌వోలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఒక్కో రోజు 50 మంది చొప్పున 258 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం 30 మార్కుల పరీక్ష పెట్టి, సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్‌లు సుబ్బన్న, మంజూరు బాష, ఆర్ఐ రాజు, సీనియర్ అసిస్టెంట్ సాదిక్, తదితరులు, పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా, జాతీయస్థాయిలో జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెలో భాగంగా వెల్దుర్తి ఏఐటీయుసి ఆధ్వర్యంలో నిరసన





వెల్దుర్తి జూలై 9( శ్రీ చక్ర) : వెల్దుర్తి పట్టణ కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ . భవన నిర్మాణ కార్మికులు మార్కెట్ హమాలీలు వివిధ సంఘాలు కలిసి.వెల్దుర్తి పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ సర్కిల్ నిరసన తెలియజేసి. అదేవిధంగా పాత బస్టాండ్ సర్కిల్ నుండి ఎమ్మార్వో కార్యాలయం దగ్గరికి ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో గారికి వినపత్రం ఇవ్వడం జరిగింది ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు చాందిని మాట్లాడుతూ ఈరోజు కేంద్రాల్లో రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక సమ్మె భాగంగా మా డిమాండ్లు కనీస వేతనం 26,000 ఇవ్వాలి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి 8 గంటల పని విధానం అమలు చేయాలి కార్మిక కష్టాలకు అనుకూలంగా ఉన్న 44 లేబర్ కోడ్ లను ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ అమలు చేయడం జరిగింది తిరిగి 44 లేబర్ కోడ్ గా అమలు చేయాలని ఆటో వర్కర్ సంక్షేమ బోర్డు భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ ఉన్న బిల్లును వెంటనే విడుదల చేయాలని మొదలగు ఆశాలపై ఈరోజు దేశవ్యాప్తంగా జాతీయ సమ్మె అన్ని కార్మిక సంఘాలు పోరాడుతున్నాయి ఏఐటియుసి అధ్యక్షుడు బి మాధవస్వామి మాట్లాడుతూ మా కార్మిక కర్షక న్యాయమైన డిమాండ్ కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పట్టణ కార్యదర్శి గిరి. ఏపీఅంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సుజాత సంధ్య క్రిష్ణగిరి వెల్దుర్తి మండలాల టీచర్స్ అండ్ హెల్పర్స్. . భవన నిర్మాణ జిల్లా అధ్యక్షుడు జి నాగమద్దయ్య. చంద్రశేఖర అప్ప సుధాకర్ బలరాం వివిధ స్టాండ్ లో ఆటో కార్మికులు ఏర్పాటు చేయాలని తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## గత 6 నెలల్లో 4, 123 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, జూలై 9 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారు. మద్యం తాగి వాహనం నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసులు పలు ప్రాంతాల్లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు పాటించని మరియు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నిత్యం పెరిగిపోతున్నాయని , మద్యం తాగి వాహనాల పై ఎక్కి ఇష్టానుసారంగా డ్రైవ్ చేస్తూ ప్రజల ప్రాణాల పైకి తెస్తున్నారని, వాటిని అరికట్టేందుకే ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. జనవరి - 142 కేసులు, ఫిబ్రవరి - 1011 కేసులు, మార్చి - 694 కేసులు, ఏప్రిల్ - 756 కేసులు, మే - 636 కేసులు, జూన్ - 884 కేసులు, డ్రంకెన్ డ్రైవ్ లలో పట్టుబడిన ఒక్కొక్కరి పై కోర్టు వారు రూ. 3 వేల వరకు జరిమానా విధించారు. గత 6 నెలల్లో 4, 123 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ తెలిపారు.




# యూరియా దొరకడం లేదంటూ కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడుతున్న అన్నదాతలు

-అన్నదాతలను ముప్పు తిప్పలు పెడుతున్న యూరియా కష్టాలు,
-కూటమి ప్రభుత్వంలో రైతులకు అందని ఎరువులు, సబ్సిడీ విత్తనాలు,
-కూటమి ప్రాంతంలో భారీగా పెరిగిన ఎరువులతో అన్నదాతలు అవస్థలు,

ఎమ్మిగనూరు, జులై, 9( శ్రీ చక్ర ): ఎమ్మిగనూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు టి. మురళి నాయుడు విలేకరులతో మాట్లాడుతూ రైతులకు యూరియా కష్టాలు కూటమి ప్రభుత్వంలోనే వచ్చిందని విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలను పట్టించుకున్న పాపాన పోలేదని ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు అవసరాలకు అత్యంత కీలకమైన యూరియాను కూలంకషంగా సమయానికి సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం రాజకీయ స్వార్థానికి రైతులను బలిగా చేస్తున్నదని విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇటీవల నియమితులైన మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని అర్హతలేకుండా కేవలం పార్టీ వారసత్వానికి నిదర్శనంగా ఒక వ్యక్తికి కేటాయించారని తెలిపారు.ఆయనే ఇప్పుడు యూరియా లారీలను తన సొంత గోదాంలో దాచిపెట్టి రైతులకు అందకుండా చేస్తూ గిరాకీ కొరకు అక్రమంగా నిల్వ చేస్తూ రైతుల నిండు హృదయాన్ని దెబ్బతీయడం దారుణం అని అన్నారు.రైతులు పొలాల్లో సాగు పనులకు వేచి చూస్తుండగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వ్యక్తిగత లాభాల కోసమే యూరియా నిల్వ చేస్తుండటంపై అధికారులు గాఢంగా దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాత్రం ఈ రకమైన పరిస్థితులు ఒక్కసారి కూడా రాలేదన్నారు. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందేవని గుర్తు చేశారు.అంతేకాకుండా తొలిరోజు నుంచే రైతును దేవుడిగా కొలిచిన వైఎస్సార్ వారసత్వాన్ని జగన్ మోహన్ రెడ్డి కొనసాగించారన్నారు.రైతు భరోసా, పంటల




సబ్సిడీలు, విద్యుత్ రాయితీలు, రుణ మాఫీలు వంటి అనేక పథకాలు ద్వారా రైతు జీవితంలో వెలుగులు నింపారని తెలిపారు.అలాంటి సంక్షేమ పాలన తర్వాత వచ్చిన ఈ కూటమి ప్రభుత్వం రైతులను మళ్లీ చీకటిలో నెట్టేస్తోంది అని అన్నారు.ఇలాంటి పరిస్థితులను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉందని మురళి నాయుడు పిలుపునిచ్చారు. ఆయన నేతృత్వంలో ఎమ్మిగనూరులో రైతులతో జరిగిన సమావేశంలో రైతులు మునిస్వామి, ఈరన్న, రంగస్వామి, శంకరయ్య, హనుమంతు, రామానుజులు తదితరులు పాల్గొని తమ అసంతృప్తిని వ్యక్తపరిచారు. యూరియా లేక పంటలను విత్తకుండా ఆగిపోతున్నామని రైతులే స్వయంగా చెబుతున్నారు. కూటమి ప్రభుత్వంలో ఆగమేఘాలమీద పరిస్థితి మరింత దిగజారే లోపు కూటమి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతు సంక్షేమం అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వానికి రైతు సంక్షేమం కేవలం మాటల్లో కాకుండా నడవికలో, పనుల్లో చేసి చూపాలి అనే పాఠాన్ని ఈ ప్రభుత్వం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టి.మురళి నాయుడు హెచ్చరించారు. అలాగే అన్నదాతలకు రైతు భరోసా పేరుతో "అన్నదాత సుఖీభవ"అంటూ ఊదరగొడుతున్న కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలల గడిచిన కూడా జూలై మాసం ముగుస్తున్నప్పటికీ కూడా ఇంకా అప్పుడు ,ఇప్పుడు అంటూ కుంటి సాకులు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని త్వరలోనే అన్నదాతలు రాబోవు పంచాయతీ ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# రైతులకు ఉరితాలుగా మారుతున్న మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ మండల కార్యదర్శి టి కృష్ణ డిమాండ్



వెల్దుర్తి జూలై 9( శ్రీ చక్ర ): బోయినపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్× మాట్లాడుతూ కేంద్రంలో 11 సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళల చట్టాలను కాలరాస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేసి,వాటి స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చి రైతులను, కార్మికులను,వ్యవసాయ కూలీల నడ్డి విరిచేలా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు ఈ దేశ సంపదను అప్పనంగా అప్పజెప్తున్నారని అన్నారు. దేశంలో పేదలకు ఉపయోగపడే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి,చాప కంద నీరులా నీరుగారిస్తూ, కుట్రలు చేసి ఎత్తివేసే ప్రయత్నాలు బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు ఉరితాళ్ళులా తయారైన మూడు నల్ల చట్టాలు మరియు కార్మికుల పొట్టలు కొట్టే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలు అందించాలని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు ఉండేలా చూడాలని, ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలకు ప్రభుత్వమే గృహ నిర్మాణం చేపట్టాలన్నారు. భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు ఎకరాలు భూమి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ఆహార భద్రత కల్పించి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రేషన్ బియ్యం ప్రతి ఒక్కరికి 10 కేజీలకు పెంచాలని, అన్ని రకాల నిత్యవసర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడాలని, దళిత ఆదివాసి మహిళల హక్కులను కాపాడాలని, మతోన్మాదానికి దూరంగా పేదలను ఉంచాలని, బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులను ఆపాలని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత మరియు సంక్షేమ చర్యలను అందించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సిపిఐ మండల కార్యదర్శి, టి.కృష్ణ, వెంకటేష్ ,శివ కార్మికులు పాల్గొనడం జరిగింది

# ప్రసన్నకుమార్ రెడ్డి పై జగన్ చర్యలు తీసుకోకపోవడం మహిళలను అవమానించడమే

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

కర్నూలు, జూలై 9 (శ్రీచక్ర): మహిళలను గౌరవించడం సామాజిక సభ్యత, సంస్కారం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. మహిళలను ఆడబిడ్డలుగా భావించే సంస్కృతి మనది. గౌరవప్రదంగా జీవించే హక్కు పౌరులందరికీ మన రాజ్యాంగం కల్పించిందని. కానీ వైసీపీ నేతలు హేయమైన వ్యాఖ్యలతో, అసభ్య పదజాలంతో మహిళలను రోజుకో విధంగా అవమానిస్తున్నారు. మహిళలు పిశాచులు, సంకరజాతి అని సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్రంలోని మహిళలు వేశ్యలంటూ వైసీపీ ఉగ్రవాదులు నిస్సిగ్గుగా, అత్యంత అవమానకరంగా మాట్లాడుతున్న జగన్ రెడ్డి స్పందించకుండా ప్రోత్సహిస్తున్నారని. ఇప్పుడు సొంత పార్టీ నేతలతో మహిళా ఎమ్మెల్యేపై విష ప్రచారానికి తెరలేపారు అన్నారు. మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట అని అన్నారు. మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అశ్లీల పదజాలాన్ని ఖండించడానికి కూడా జగన్ రెడ్డి ముందుకు రాకపోవడం మహిళలను అవమానించడమే. ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. రాజకీయాల్లోకి మహిళలను లాగే సంస్కృతి వైసీపీతోనే మొదలైందని, ప్రజలు ఛీత్కరించుకున్నా ఇంకా ఇప్పటికీ కొనసాగిస్తోందని. అసెంబ్లీ సాక్షిగా సీఎం చంద్రబాబు నాయుడు సతీమణిపై వైసీపీ ఎమ్మెల్యేలు అత్యంత జుగుప్సాకర వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఫలితంగా 11 సీట్లకే వైసిపి పార్టీ పరిమితమైందని. పబ్లిక్ లో మహిళలపై నీచంగా వ్యాఖ్యలు చేసిన నేతలపై వైసీపీ పార్టీ ఏనాడూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. పైగా ప్రశ్నించిన వారిపైనే అక్రమ కేసులు పెట్టించారని అన్నారు. జగన్ రెడ్డి అండతోనే ప్రసన్నకుమార్ రెడ్డి లాంటి వ్యక్తులు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు.కూటమి ప్రభుత్వంలో ఇటువంటి క్రూర మృగాలపై కఠిన చర్యలు తీసుకుంటుందని. వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జగన్ రెడ్డి బేషరతుగా మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. మహిళాలోకాన్ని కించపరిచే వారిని ఎట్టి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం సహించేదని ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు.



# ఓటర్ల సవరణ పక్కాగా చేపట్టాలి - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ




మంత్రాలయం , జూలై 9,(శ్రీచక్ర) : త్వరలో నిర్వహించనున్న ఓటర్ల సవరణ పక్కాగా చేపట్టాలని మంత్రాలయం నియోజకవర్గం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని తాసిల్దార్ కార్యాలయంలో బూతు స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లు నమోదు ప్రక్రియలో బీఎల్వోల పాత్ర చాలా కీలకమన్నారు. భారత ఎన్నికల సంఘాం ఆదేశాలు మేరకు 5 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి , డిప్యూటీ తహశీల్దార్ గురురాజ్ రావు , మాష్టర్ ట్రైనర్ కన్నడ రాజు , వీరేష్ పాల్గొన్నారు

# మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం కోసం ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్తాం:ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల , జులై 09-తెలుగు భాష ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహానుభావులు ఉన్నారు. అంత చక్కటి తెలుగు భాషను వైసీపీ నాయకులు బూతులతో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం భాధేస్తోందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం హైదరాబాద్ ఎన్ టి ఆర్ ట్రస్ట్ భవనంలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణా రెడ్డి ఇక్కడే చదివారు, ఈ స్కూల్ స్టూడెంటే, మహిళలను పిచాసులు, సంకరజాతి అని అంటారు. మా జాతి సంకరజాతి అయితే మీ మహిళలు, మీ కుటుంబ మహిళలు ఏ జాతి మహిళలు అని బైరెడ్డి శబరి ప్రశ్నించారు.అమరావతి మహిళలు అందరూ వేశ్యలు అంటారు, ఇదే మాట మీ చెల్లిని, తల్లినీ అంటే ఊరుకుంటారా, తిరుపతి, కడపలో పిహెచ్ ఈ లు చేశాం అంటారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
గురువారం జూలై 10 2025

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

**పుత్తేరి లో సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలంరూ.13 లక్షల డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజబి ఎన్**




కండ్రిగ,జూలై 09(శ్రీచక్ర):సత్యవేదు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.బుధవారం బుచ్చి నాయుడు కండ్రిగ మండలం పుత్తేరి లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించిన అనంతరం రూ.13 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ డ్రైనేజీ కి ఎమ్మెల్యే ఆదిమూలం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ప్రజాసేవ చేయాలన్న తపన తోనే రాజకీయాల్లోకి వచ్చాన్నారు.సర్పంచ్ స్థాయి నుండి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నుకొని ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు,ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు.అందరి సహకారం తో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా రంజక పాలన చంద్రబాబుకే సాధ్యం

**వరదయ్యపాలెం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో...
టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి
కలిసి ఉంటే కలదు సుఖం.కలసి కట్టుగా అభివృద్ధికి కృషి చేద్దాం.**



వరదయ్యపాలెం,జులై 9(శ్రీచక్ర)వరదయ్యపాలెం మండలం ఇందిరానగర్ గ్రామంలో ఓ ప్రయివేట్ కల్యాణ మండపం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షులుపి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై,కూటమి పాలనలో అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి కనబడుతుందని వ్యాఖ్యానించారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడాది సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ రాష్ట్రంలోనూ, నియోజకవర్గం లోనూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మాట్లాడారు.అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు.అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లే సత్తా ఒక్క చంద్రబాబుకే సాధ్యమని ఆయన అన్నారు.ఒకేసారి 4 వేల పెన్షన్ పెంచడం,ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఒకేసారి 67 లక్షల మందికి 13 వేలు తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు...ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతుందని,ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు...సత్యవేదు నియోజవర్గలో విద్య, వైద్యం, ఉపాధి, నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని,వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజవర్గం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు... ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాని సొంతింటి కల నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం:డాక్టర్ చప్పిడి





రామచంద్రపురం, జూలై 9(శ్రీచక్ర) పేదవాని సొంతింటి కల నెరవేర్చే దిశగా కోటమి ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు అలాగే పట్టణాలలో రెండు సెంట్లు ఇస్తామని చెప్పిన హామీ ప్రకారం హామీని కచ్చితంగా నెరవేరుస్తారని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు పాయకరావుపేట పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు . ఈ మేరకు బుధవారం స్థానిక ఇంద్ర పాలెం పదవ వార్డులో గ్రామ శాఖ అధ్యక్షులుగా నియమించబడిన పిల్లి వెంకట రమణమ్మ మరియు తెలుగుదేశం ప్రకాష్ రావు తదితరులతో కలిసి ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం గురించి వివరించడం జరిగింది .ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ పిఎంఏవై కింద మార్చి 25 నాటికి రాష్ట్రంలో ఐదు లక్షల ఇల్లు కేంద్రం మంజూరు చేసిందని ఎన్టీఆర్ గృహాలు పెండింగ్ పై సర్వే పూర్తయిందని ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లోనే 1. 20 లక్షల పెండింగ్ ఇళ్ళు పూర్తి చేశామని చెప్పారు పేదల ఇళ్ళు నిర్మాణంలో అక్రమాలకు పాల్పడిన నాలుగు గుత్తేదారు సంస్థలపై విజిలెన్స్ విచారణ వేయటం 70 శాతం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి చెత్త సేకరించడం కూడా జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా 7559 ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలు కూడా పనిచేస్తున్నాయని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆనంత,మురళి, అరుణ రమణమ్మ,చెల్లుబోయిన సూర్య ప్రకాష్ రావు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రామచంద్రపురం , జూలై 9 (శ్రీచక్ర)పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని రామచంద్రపురం శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ రాము పేర్కొన్నారు. స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ తదితర అంశాలపై రామచంద్రపురం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం రామచంద్రపురం తహసిల్దార్ బండి మృత్యుంజయరావును కలిసి ఈసంధర్భంగా ఒక మొక్కను బహుకరించారు. పాఠశాల నుంచి మార్కెట్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అంటూ విద్యార్థులు ప్లకార్డులు మరియు ప్లాంట్స్ తో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాము మాట్లాడుతూ చెట్లు కార్బన్ డైయాక్సైడ్ ను పీల్చుకుని ఆక్సిజన్ ను విడుదల చేస్తాయన్నారు. ప్రస్తుతం విషవాయువులు, రేడియేషన్ అధికంగా విడుదలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ తట్టుకొని ఎదురుకోవాలంటే పచ్చదనమే పరిష్కారంగా పేర్కొన్నారు. రీజినల్ ఇన్చార్జి నరేష్ మాట్లాడుతూ చెట్ల వల్ల ఆక్సిజన్ శాతం పెరుగుతుందన్నారు. కాలుష్యం తగ్గుతుందని పేర్కొన్నారు. వర్షాలు పడడానికి కూడా పరోక్షంగా చెట్లు సహాయపడతాయని తెలిపారు. వీటిపై తమ విద్యార్థుల కు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కులు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు , పాల్గొన్నారు.



# ఉచిత కుట్టుమిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి..డిప్యూటీ కలెక్టర్ ఎస్ శ్రీనివాసరావు






రామచంద్రపురం , జూలై 9 (శ్రీచక్ర)ప్రభుత్వం మీకోసం ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల్లో ఉచిత శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, శిక్షణాకాలంలోనే పూర్తిస్థాయిలో అన్ని విధాల నేర్చుకుని బయటకు వెళ్లేలా ఉండాలని డిప్యూటీ కలెక్టర్ ఎస్ శ్రీనివాసరావు మహిళలకు సూచించారు. ఈ మేరకు ఆయన రామచంద్రపురం ఆర్డీవో ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అవకాశం మళ్ళీ రాదని మీకు ఇచ్చిన మూడు నెలల వ్యవధిలోనే అన్ని రకాల వస్తువులు తయారు చేసే విధంగా దృష్టి పెట్టి నేర్చుకోవాలని అన్నారు. అలాగే మిషన్లో ఏ పార్ట్ ఏ విధంగా పనిచేస్తుందో, ఏ పార్ట్ పనిచేయదో కూడా గమనించాలని ఆయన మహిళలకు సూచించారు. శిక్షణ కాలం పూర్తయిన తర్వాత ఏ వస్తువు ఇచ్చిన కుట్టడం రాదనే ప్రసక్తి లేకుండా కుట్టి ఇచ్చే నైపుణ్యాన్ని ప్రతి ఒక్కరు సంపాదించాలని ఈసందర్భంగా ఆయన హితవు పలికారు. అవసరమైతే మరో 10 రోజులు పెంచడానికి అవకాశం ఇస్తామని సందర్భంగా మహిళలకు తెలియజేశారు. శిక్షణ కేంద్రము పెట్టించిన మాకు , నేర్పించిన శిక్షణకారులకు మంచి పేరు వచ్చేలా ఇక్కడ ప్రతి ఒక్కరు శిక్షణ పూర్తి చేసుకోవాలని ఆయన సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కె .లీలా స్వర్ణలత, టి. అనిత, పలువురు మహిళలు, పాల్గొన్నారు

# హసన్ బాధలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహణ**



రామచంద్రపురం , జూలై 9(శ్రీచక్ర) రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన పొలం పిలిచింది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల అగ్రికల్చర్ ఆఫీసర్ డి వి ఆర్ మణిదీప్ పొలం పంటల గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.నూతన బాధ్యతలు స్వీకరించిన మణిదీప్ ను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, అతిథిగా విచ్చేసిన చింతపల్లి వీరభద్రరావు వారిని సత్కరించారు.గ్రామ అగ్రికల్చర్ అసిస్టంట్ కోట ధరణి రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ అందజేయగా వెటర్నరీ అసిస్టంట్ నరేంద్ర కిసాన్ క్రిడిట్ కార్డ్స్ పై రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ 11 సంవత్సరముల మోడీ సుపరిపాలనలో రైతుల సంక్షేమ పథకాల గురించి రైతులకు వివరించారు. అనంతరం సర్పంచ్,సభకు విచ్చేసిన రైతులకు మొక్కలు అందజేయగా మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మణిదీప్ రైతు సేవా కేంద్రం వద్ద మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు,సచివాలయం సిబ్బంది రైతులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు 11 సంవత్సరముల మోడీ సుపరిపాలన గురించి అవగాహన కల్పించి అభివృద్ధి పథకాల కరపత్రాలను గ్రామ డ్వాక్రా మహిళకు అందజేశారు.




# రెవిన్యూ కలెక్షన్ పై ప్రత్యేక దృష్టి పెట్టండి

**అనధికార భవన నిర్మాణాలుపై చర్యలు చేపట్టండి
ఎంఆర్ఎఫ్ లో ప్రతిరోజు హాజరు విధిగా నమోదు చేయాలి
ప్రజలకు అందిస్తున్న సర్వీసులు ,సర్వేలపై అలసత్వం వద్దు
ఆర్డిఎంఏ నాగ నరసింహారావు**

రామచంద్రపురం, జూలై 9 (శ్రీచక్ర)పట్టణ మున్సిపాలిటీల పరిధిలో అనధికార భవన నిర్మాణ,లేఅవుట్లపై పై చర్యలు చేపట్టాలని రాజమండ్రి ఆర్డిఎంఏ నాగ నరసింహారావు మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఈ మేరకురామచంద్రపురం పురపాలక సంఘ కార్యాలయము నందు ఆయన రాజమహేంద్రవరం రీజీయన్ నకు సంబంధించి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో గల అమలాపురం, మండపేట, రామచంద్రాపురం, ముమ్మిడివరం మున్సిపాలిటీలు తోపాటు కొవ్వూరు, నిడదవోలు మున్సిపాలిటీలకు సంబంధించిన మున్సిపల్ కమిషనర్లు అన్ని సెక్షన్ల విభాగాధిపతులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రెవిన్యూ, శానిటేషన్, ఇంజీనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగలకు సంబంధించి వివిధ అంశాలపైలతోపోటు వార్డు సచివాలయాల యొక్క పనితీరుపై అన్ని సబ్జెక్టులపై సమీక్ష నిర్వహించారు. ఈ రివ్యూలో రెవిన్యూ కలెక్షన్ పై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పన్నులు వసూళ్ళు చేయించి ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. శానిటేషన్ సంబంధించి ప్రజారోగ్య దృష్ట్యా పట్టణాలలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరచి, తగిన సమయములో దోమల మందులను పిచికారీ చేయించాలని పేర్కోన్నారు. ఇంజీనీరింగ్ విభాగము సంబందించి రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకోని పుర పట్టణాల్లో ప్రజలకు మంచి నీటి సరఫరా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు .ఇంజీనీరింగ్ వర్క్ లను పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తిచేయాలని తెలియజేశారు .టౌన్ ప్లానింగ్ విభాగమునకు సంబం ధించి అనధికార నిర్మాణములు చేపట్టిన భవననలపై మరియు లేఅవుట్ లపై చర్యలు తీసుకోవాలని అనధికార ఫ్లెక్స్ లు, బ్యానర్స్ తొలగించాలని, అడ్వటైజ్మెంట్ టాక్స్ లను సకాలంలో వసూళ్ళు చేయాల ని, వార్డు సచివాలయాల పరిధిలో సెక్రటరీలందరూ ఎఫ్ ఆర్ ఎస్ నం దు ప్రతి రోజు విధిగా హాజరు నమోదు చేయాలని సూచించారు .ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న అన్ని రకాల సర్వీసులు ,సర్వేలపై అలసత్వం వహించవద్దని నిర్దిష్ట సమయములో సక్రమముగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రంలో రామచంద్రపురం మున్సిపల్ కమిషనరు రాజు ,మండపేట , అమలాపురం, ముమ్మిడివరం, నిడదవోలు, కొవ్వూరు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా మున్సిపాలిటీల విభాగాధిపతులు ఈ సమావేశములో పాల్గొన్నారు.




# వ్యవసాయంపై కృత్రిమ మేథ ప్రభావం

న్యూఢిల్లీ,జూలై9 ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి.వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు- పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు.

# వల్లభనేని వంశీకి ఏమైంది...



విజయవాడ, జూలై 9, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. తీవ్ర అస్వస్థతతో విజయవాడలోని ఓ ఆసుపత్రిలో చేరారు. కొద్ది రోజుల కిందటే ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతుండడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఓ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 135 రోజులపాటు ఆయన జైల్లో గడపాల్సి వచ్చింది. ఆ సమయంలోనే పలుమార్లు అనారోగ్యానికి గురయ్యారు. జైలు నుంచి ఆసుపత్రులకు తీసుకొచ్చి చికిత్స అందించేవారు. ఇప్పుడు బెయిల్ పై వచ్చిన ఆయన మరోసారి అస్వస్థతకు గురికావడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న ఏపీ పోలీసులు హైదరాబాదుల ఉన్న వల్లభనేని వంశీ మోహన్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై 11 కేసులు నమోదు చేశారు. అనేకసార్లు ఆయన బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఎప్పటికప్పుడు బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురయ్యేవి. ఎట్టకేలకు ఈనెల 2న ఆయనకు బెయిల్ లభించింది. దీంతో ఆయన బయటకు వచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఆ మరుసటి రోజున భార్యతో కలిసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అటు తరువాత మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని వల్లభనేని వంశీని పరామర్శించారు. ఇంతలోనే ఆయన అస్వస్థతకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రిలో చేర్పించారు.

నట రత్నాలు, నట శేఖర లు ఎక్కడో వుండరు,
మన చుట్టూ గన్నవరం గాండు, గుడివాడ గుట్కా రూపాల్లో తిరుగుతూ వుంటారు..
వాడు ఆరోగ్యం బాగోపోతే హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకోవాలి కానీ, వీడియోలు తీసి సోషల్ మీడియా లో పెట్టి డ్రామా లు ఎందుకు?
వల్లభనేని వంశీ మోహన్ దూకుడుగా వ్యవహరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో చంద్రబాబుతో పాటు లోకేష్ పై నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. ఈ ఎన్నికల్లో గన్నవరం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి నియోజకవర్గానికి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆయన విదేశాలకు వెళ్లిపోతారని ప్రచారం జరిగింది. ఇంతలోనే పాత కేసులను తిరగదోడుతూ ఏపీ పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్టు కూడా చేశారు. దాదాపు 135 రోజులపాటు వంశీ జైల్లోనే గడపాల్సి వచ్చింది. వాస్తవానికి గతంలో కూడా వల్లభనేని వంశీ మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే జైల్లోకి వెళ్లిన తరువాత అనారోగ్యం మరింత తీవ్రమైంది. ఇప్పుడు బయటకు వచ్చినా ఆ ప్రభావం ఇంకా కనిపిస్తోంది.

# ఆనం అసంతృప్తికి కారణం అదేనా

నెల్లూరు, జూలై 9, ఆనం రామనారాయణరెడ్డి ఎప్పుడూ అసంతృప్తి నేత మాత్రమేనా? జిల్లాలో తన మాట శాసనం అనుకుంటున్నారా? ఇంకా పాత కాలం నాటి రోజులుగా ఆనం రామనారాయణరెడ్డి భావిస్తున్నట్లుంది. సాక్షాత్తూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఎదుటే మంత్రి నారాయణపై అసంతృప్తిని వెళ్లగక్కి ఆనం రామనారాయణరెడ్డి తన దైన శైలిని ఆయన మరోసారి చాటుకున్నారు. అందుకే సీనియర్ నేతలను పక్కన పెట్టి కొత్త తరం నేతలను రాజకీయాల్లోకి తీసుకు రావాలన్న టీడీపీ అధినాయకత్వం ఆలోచన కరెక్టే అనిపిస్తుంది. ఈ సీనియర్లు తమదే ఆధిపత్యం కావాలని కోరుకుంటారు. ఫలితంగా పార్టీలో రాజకీయ ఇబ్బందులు తలెత్తక తప్పవు. అందుకే టీడీపీలో క్రమంగా సీనియర్ నేతలను పక్కన పెడుతున్నారు.. నెల్లూరు నగరంలో నిన్న అంతర్జాతీయ ప్రమాణాలతో నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి వీఆర్ హైస్కూల్ ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. మంత్రి నారాయణ మున్సిపల్ నిధులు వెచ్చించి ఈ పాఠశాలకు మరమమ్మతులుచేయించారు. దీంతో వీఆర్ మున్సిపల్ హైస్కూలు అని నామకరణం చేశారు. అందుకు ఆనం రామనారాయణరెడ్డి అభ్యంతరం తెలిపారు. తమ కుటుంబం ఆధ్వర్యంలో దశాబ్దాలుగా ఉన్న వీఆర్ విద్యాసంస్థలను మున్సిపల్ స్కూలు అని ఎలా నామకరణం చేస్తారని లోకేశ్ ఎదుటే ప్రశ్నించారు. నారాయణ తన శాఖ నిధులతో ఖర్చు చేస్తే పేరు మారుస్తారా? అని నిలదీశారు. అంతేకాదు నారాయణ మున్సిపల్ పాఠశాలలను దత్తత తీసుకుని వాటిని బాగు చేస్తే మంచిదని హితవు పలికారు. ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలతో లోకేశ్ సయితం విస్తుపోయారు ఆనం రామనారాయణరెడ్డి కాంగ్రెస్ లో ఉన్ననాళ్లు మంత్రిగా ఉండి జిల్లాపై ఆధిపత్యాన్ని చెలాయించారు. అయితే 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన టీడీపీలో చేరారు. కానీ ఆ ఎన్నికల్లో గెలవలేకపోయారు. కానీ తనకు ఎమ్మెల్సీ సీటు కూడా ఇవ్వలేదని నాడు టీడీపీని వదిలేశారు. 2019 ఎన్నికలనాటికి వైసీపీలో చేరారు. వెంకటగిరి నియోజకవర్గం నుంచి టిక్కెట్ పొంది విజయం సాధించారు. అయితే జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు మంత్రి వర్గంలో చోటు దక్కలేదు. దీంతో అసంతృప్తికి గురయిన ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికలకు ముందు నుంచే అధికార వైసీపీ ప్రభుత్వంపై తరచూ విమర్శలు చేస్తూ వార్తల్లోకి ఎక్కారు. అంటే మరోసారి పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు. గతంలో టీడీపీని వదిలి వెళ్లినా ఆనం



రామనారాయణరెడ్డిని చంద్రబాబు నాయుడు తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. ఆనం కుటుంబానికి నెల్లూరులో ఉన్న పేరు ప్రఖ్యాతుల దృష్ట్యా ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకుని ఆత్మకూరు నియోజకవర్గం టిక్కెట్ ను 2024 ఎన్నికల్లో కేటాయించారు. ఈ ఎన్నికల్లో గెలిచిన ఆనం రామనారాయణరెడ్డికి మంత్రివర్గంలో చోటు కూడా కల్పించారు. అయితే తనకు ఇష్టంలేని దేవాదాయ శాఖను అప్పగించడం కొంత అసంతృప్తికి గురైన ఆనం అందులోనే ఉంటూ సర్దుకుపోతున్నారు. కానీ నెల్లూరు జిల్లాలో సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కాదని ఆనం రామనారాయణరెడ్డి కి మంత్రిపదవి ఇచ్చినా ఆయన తృప్తిపడనట్లే కనిపిస్తుంది.. నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ హవా నడుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, లోకేశ్ కు నారాయణ సన్నిహితుడు కావడంతో జిల్లా అధికారులు కూడా ఆయనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది ఆనం రామనారాయణరెడ్డికి ఇబ్బందికరంగా మారింది. తన సొంత జిల్లాలో నారాయణ పెత్తనమేంటన్న అభిప్రాయం ఆయనలో బలంగా ఉన్నట్లుంది. అందుకే లోకేశ్ వేదికపైనే ఉన్నా ఏ మాత్రం సంకోచం లేకుండా విమర్శలు చేయడంతో నెల్లూరు టీడీపీలో విభేదాలు బయటకు భగ్గుమన్నాయి. ఈ విషయాన్ని పార్టీ అధినాయకత్వం సీరియస్ గా తీసుకున్నట్లు తెలిసింది. ఆనం రామనారాయణరెడ్డి ఎప్పుడూ ఆధిపత్యం కోసమే ప్రయత్నిస్తుంటారని, అందులో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# వేటు పడింది..

తిరుమల, జూలై 9, టీడీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఏ.రాజశేఖర్ బాబును ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు. తిరుపతి జిల్లా పుత్తూరులోని స్వగ్రామంలో రాజశేఖర్ బాబు ప్రతీ ఆదివారం స్థానిక చర్చి ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంతో టీటీడీ ఉద్యోగిగా ఆయన సంస్థ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని భావించడమేకాక, హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగి అయివుండి భాద్యతారహితంగా వ్యవహరించడం జరిగిందని టీడీపీ తేల్చి?ంది. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం ఆయనపై శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు , తక్షణమే సస్పెండ్ చేయడం జరిగిందని టీటీడీ ప్రకటించింది. ఇటీవల టీటీడీలో పని చేస్తూ అన్యమతాన్ని ఆచరిస్తున్న వారిని బయటకు పంపింది. కోరుకున్న వారికి వీఆర్ఎస్ లేకపోతే ఇతర సంస్థల్లోకి డిప్యూటేషన్ మీద పంపించారు. 2025 ఫిబ్రవరి 1న 18 మంది క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నవారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఈ ఉద్యోగులు హిందూ సంప్రదాయాలను అనుసరిస్తామని ప్రమాణం చేసినప్పటికీ, అన్యమత కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. వీకంజకితీ బదిలీ లేదా వీఆర్ఎస్ అవకాశం ఇచ్చారు. వినియోగించుకోకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. టీటీడీలో పని చేసే ఉద్యోగులు ఖచ్చితంగా హిందూ మతాన్ని ఆచరించాలన్న నిబంధన ఉంది. టీటీడీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా పనిచేస్తున్న ఏ.రాజశేఖర్ బాబు తిరుపతి జిల్లా పుత్తూరులో ప్రతి ఆదివారం స్థానిక చర్చి ప్రార్థనల్లో పాల్గొంటున్నాడనే సమాచారం అందింది. ఓ భక్తుడు ఆయన చర్చి ప్రార్థనల్లో పాల్గొంటుండగా ఫొటోలు, వీడియోలు తీసి టీటీడీ విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన అధికారులు రాజశేఖర్ బాబును సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. 2007లో టీటీడీ నిర్వహించే లేదా ఆర్థికంగా సహాయపడే సంస్థలలో హిందువులను మాత్రమే నియమించాలని నిర్ణయించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఒక హిందూ మత సంస్థగా ఉండాలని, అన్యమత ఉద్యోగులు దీనిలో పనిచేయకూడదని స్పష్టం చేస్తున్నారు.టీటీడీలో పని చేస్తూ హిందువులుగా చెప్పుకుని చర్చిలకు వెళతున్న వారితోనే అసలు సమస్య వస్తోంది. తమ మతాన్ని అంగీకరించి.. టీటీడీలో కాకుండా డిప్యూటేషన్ పై ఇతర శాఖలకు వెళ్లేందుకు వారు ఆసక్తి చూపించడం లేదు.

# పవన్ ధీమా వెనుక...

కాకినాడ, జూలై 9, చిన్నచిన్న ఇబ్బందులు ఉన్నా.. సర్దుకోవాలి..కలిసి పోవాలి..! ఇలా ఒకదాని వెంట మరోటిగా తూటాల్లాంటి మాటలతో సొంత నేతలకు హితబోధ చేశారు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఇదే సమయంలో ప్రత్యర్థికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఎలా వస్తారో మేమూ చూస్తామంటూ సవాల్ చేశారాయన. ఈ కామెంట్లపైనే ఇప్పుడు ఏపీలో జోరుగా చర్చ సాగుతోంది. పవన్ వ్యాఖ్యల వెనుక మతలబేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కీలక వ్యాఖ్యలు చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్. నాకు కొంచెం తిక్కుంది.. కానీ దానికో లెక్కుంది. ఇది ఓ పాపులర్ సినిమాలో పవన్ కల్యాణ్ చెప్పిన డైలాగ్. అచ్చం ఇదే మాదిరిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడే ప్రతి మాటకూ ఓ లెక్క ఉంటుంది. వినే వాళ్లు, చూసే వాళ్లు అది తెలుసుకోవాలి అంతే. లేటెస్ట్గా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్.. మరోసారి అత్యంత కీలకమైన కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పార్టీలను ఉద్దేశించి ఆయన చేసిన కామెంట్లే ఇప్పుడు పొలిటికల్ సర్కిళ్లలో హాట్ టాపిక్‌గా మారాయి. కూటమి పార్టీల మధ్య విభేదాలు ఉన్నాయంటూ.. ఓవైపు కూటమి పార్టీలకు చెందిన నేతల మధ్య మనస్పర్థలు, అసంతృప్తులు కొనసాగుతున్నాయని విపక్ష వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. పైకి కలిసి ఉన్నట్లుగా చెప్పుకుంటున్న కూటమి పార్టీలు.. కొన్నిచోట్ల లోలోన కత్తులు దూసుకుంటున్నాయని సెటైర్లు వేస్తున్నారు. జనసేన, బీజేపీ నేతలకు కూటమిలో పెద్దగా ప్రాధాన్యం లేదని ప్రచారం చేస్తున్నారు వైసీపీ నేతలు. అంతెందుకు ఏపీలో కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకున్న వేళ.. గడపగడపకూ టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు వెళుతున్నారు. ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రచారం చేస్తున్నారు. కానీ, జనసేన, బీజేపీ నేతలు మాత్రం ఎక్కడా వీటిల్లో పాల్గొనడం లేదు. దీనిపైనా ప్రత్యర్థి వైసీపీ విమర్శల బాణాలు ఎక్కుపెడుతోంది. సరిగ్గా ఇలాంటి వేళ.. ప్రకాశం జిల్లా పర్యటనలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ప్రత్యర్థి పార్టీ నేతల కామెంట్లకు కౌంటర్లు వేశారు. ఇదే సమయంలో కూటమి పార్టీలకు కొన్ని సూచనలు చేశారాయన. ఏపీలో కూటమి పాలన 15 ఏళ్లైనా సాగాలన్న పవన్. ఏపీలో కూటమి పాలన కనీసం 15 ఏళ్లపాటైనా సాగాలని ఆకాంక్షించారు పవన్ కల్యాణ్. అప్పుడే ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల



ఫలాలు ప్రజలకు సరిగా చేరతాయన్నారు. ఈ క్రమంలోనే కూటమి పార్టీలు కలిసి కట్టుగా సాగడం ఎంతో అవసరం అంటూ హితబోధ చేశారు పవన్. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా మూడు పార్టీలు కలిసి పోటీ చేసినప్పుడు చిన్నచిన్న అసంతృప్తులు సహజమన్నారాయన. అందుకే ఏ పార్టీనీ తక్కువగా అంచనా వేయొద్దని సూచించారు పవన కల్యాణ్. పిడికిలిలా కూటమి ముందుకు సాగాలన్న పవన్. అన్ని వేళ్లూ ఒకేలా ఉండవన్నారు జనసేన అధినేత. అయినా సరే ఏ వేలి బలం ఆ వేలుకు ఉంటుందన్నారు. అందుకే పిడికిలిలా ముందుకు సాగాలన్నారు. ఇక్కడ కూటమి అంటేనే ఓ పిడికిలి అంటూ మూడు పార్టీల కార్యకర్తలకు హితబోధ చేశారు పవన్. ఎన్ని సమస్యలు, ఇబ్బందులు వచ్చినా రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి ముందుకు సాగడం తప్పనిసరి అన్నారు పవన్. ఇదే సమయంలో తనకు పాలనలో ఏ మాత్రం అనుభవం లేదన్నారు. కానీ, గట్టిగా పోరాడే ధైర్యం మాత్రం ఉందన్నారు పవన్. కూటమిలో టీడీపీ అధినేత చంద్రబాబు లేకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఇంత ప్రణాళికా బద్ధంగా నడిపించడం కష్టమంటూ చెప్పుకొచ్చారాయన. కొట్టుకోమని అధికారం ఇవ్వలేదంటూ హితబోధ. కష్టపడమని, సమస్యలు పరిష్కరించమని కూటమి పార్టీలకు ప్రజలు అధికారం ఇచ్చారన్నారు పవన్. అంతేకాని కొట్టుకోమని కాదంటూ సుతిమెత్తగానే ఘాటైన హెచ్చరికలు చేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్తా, నాయకుడు గుర్తు పెట్టుకోవాలని సూచించారు జనసేన అధినేత. తనకు జనసేన సంక్షేమం, కూటమి సంక్షేమం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యమని తెగేసి చెప్పారు పవన్. తద్వారా పరిస్థితులు ఎలా ఉన్నా.. కూటమి పార్టీలు కలిసి కట్టుగా సాగాల్సిందేనన్న సందేశం ఇచ్చారన్న అభిప్రాయం గట్టిగా విన్పిస్తోంది. 2029లో ఎలా అధికారంలోకి వస్తారో చూస్తామంటూ.. సవాల్. కేవలం కూటమి పార్టీల కార్యకర్తలు, నాయకులకు హితబోధ చేయడమే కాదు.. ప్రత్యర్థి పార్టీకి గట్టి వార్నింగ్ ఇచ్చారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. రౌడీయిజానికి, గూండాయిజానికి భయపడితే రాజకీయం చేస్తామా అంటూ ప్రశ్నించారాయన. వేం అధికారంలోకి వస్తే అంటూ వైసీపీ నేతలు చెబుతున్నారని.. అసలు 2029లో వైసీపీ ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తామంటూ సవాల్ విసిరారు పవన్ కల్యాణ్ .మొత్తంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు విశ్లేషిస్తే.. కూటమిగా కలిసి కట్టుగా సాగాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ సాగాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాదు.. ఎన్డీఏ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న తాను ఆ దిశగా ఎప్పుడూ కృషి చేస్తూ ఉంటానన్న సంకేతాలను మరోసారి బలంగా పంపారన్న కామెంట్లు విన్పిస్తున్నాయి.

# నెల్లూరు లో నేలబారు రాజకీయాలు

నెల్లూరు, జూలై 9, సింహపురి రాజకీయాలు వేడెక్కాయి. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే నెల్లూరు పాలిటిక్స్ మాత్రం ఇప్పుడు దాడులతో హీటెక్కాయి. నెల్లూరు జిల్లా అంటే ప్రశాంతతకు మారు పేరు. గత కొన్ని దశాబ్దాలుగా అనేక మంది నెల్లూరు నుంచి రాజకీయాల్లో ఎదిగారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మాత్రం అందుకు విరుద్ధంగా దాడులు జరుగుతున్నాయి. నేతల మధ్య వ్యక్తిగత ఆరోపణలు చేయడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. నెల్లూరు జిల్లాలో రెడ్డి సామాజికవర్గానిదే ఆధిపత్యం. గతంలో ఈ జిల్లా నుంచి ఆనం గోపాల్ రెడ్డి నుంచి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి వరకూ ఎంతో హుందాగా రాజకీయాలు నడిచేవి. వ్యక్తిగత విమర్శలకు అసలు చోటుండేవికావు. కేవలం రాజకీయ విమర్శలు మాత్రమే ఉండేవి. కానీ రాను రాను రాష్ట్ర వ్యాప్తంగా మారుతున్న రాజకీయ పరిణామాలు సింహపురి రాజకీయాలను కూడా మార్చేస్తున్నాయి. హుందాగా రాజకీయాలు చేసిన నేతలు ఇప్పుడు చౌకబారు విమర్శలకు దిగుతున్నారు. అంతేకాదు.. రాజకీయ విమర్శలను పక్కన పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. ఫలితంగా దాడులు, ప్రతిదాడులు జరుగుతున్నాయి. డబ్బు పుష్కలంగా ఉంది. అధికారం కూడా నెల్లూరు రెడ్లకు ఉంది. అయితే అన్నింటికీ మించి నెల్లూరు రెడ్లు రాజకీయాల్లో సంస్కారవంతంగా వ్యవహరిస్తారన్న పేరుంది. అలాంటి నెల్లూరు రాజకీయాలు నేడు నేలబారుకు చేరుకున్నాయి. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిల మధ్య వివాదం చోటు చేసుకుంది.. మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై అవినీతి ఆరోపణలను వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేశారు. దానికి కౌంటర్ ఇవ్వడంలో భాగంగా నల్లపురెడ్డి ప్రసన్నకుమార రెడ్డి కొంత ప్రశాంతిరెడ్డిపై వ్యక్తిగత దుర్భాషలకు దిగారు. దీంతో ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడులు జరిగాయి. ఇంట్లో ఫర్నీచర్ ను ధ్వంసం చేశారు. వాహనాలను ధ్వంసం చేశారు. అయితే ఈ దాడులు వేమిరెడ్డి కుటుంబం మాత్రమే చేసిందని నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆరోపిస్తున్నారు. డబ్బు ఉందన్న అహంకారంతో దాడులకు పాల్పడుతున్నారని, తాను ఎక్కడా తప్పు మాట్లాడలేదని, తాను ఆమెపై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు. ... అయితే నల్లపురెడ్డి ఇంటిపై దాడితో తమకు సంబంధం లేదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. దాడుల సంస్కృతి తమది కాదన్న ఆమె ప్రసన్నకుమార్ వల్ల చాలా మంది బాధపడ్డారన్నారు. వారిలో ఎవరో ఒకరు దాడి చేసి ఉండొచ్చని ప్రశాంతిరెడ్డి చెప్పారు.

# ట్రెండింగ్ లో అన్నా చంద్రన్నా పాట

తిరుపతి, జూలై 9, సాహిత్యంతో పనిలేదు. రాగంతో అవసరం లేదు. పల్లవి ప్రస్తావన వద్దు. పదాలు సరదాగా ఉంటే చాలు. రాగం అదే పుట్టేస్తుంది. సాహిత్యం అదే వచ్చేస్తుంది. దాని తగ్గట్టుగా దరువు తోడైతే చాలు.. ఆ పాటను సోషల్ మీడియాలోకి ఎక్కిస్తే చాలు.. ట్రెండింగ్ లోకి వచ్చేసినట్టే. నేటి కాలంలో అటువంటి పాటలకు ఏ స్థాయిలో డిమాండ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.సరిగా నాలుగు నెలల క్రితం కోయా రే కోయా పాట ఎంతటి సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చివరికి ఓ హీరో తన సినిమాలో ఈ పాటను పెట్టుకున్నారు. అంతకుముందు ఓ మతాన్ని ఆచరించే మహిళ.. తను ఆరాధించే దేవుడిని స్తుతిస్తూ పాడిన పాట.. ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా బోలెడు ఉంటుంది. ఫేమస్ అవ్వడానికే వారంతా ఇది చేస్తుంటారు. ఒకప్పుడు ఇటువంటి పాటలు ఉన్నప్పటికీ అంతగా వెలుగులోకి వచ్చేవి కాదు. కానీ ఇప్పుడు సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత.. రకరకాల రూపాలలో అందుబాటులోకి వస్తున్నాయి. తాజాగా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఓ పాట కూడా ఇలాంటిదే.కొంతమంది మహిళల బృందం “చంద్రన్నా.. మాయన్నా” అనే పేరుతో ఓ పాటను పాడారు. ఆ పాట ఒక పల్లె పదానికి పేరడీ మాదిరిగా ఉంది.. ఒంటిపై ముడతలు పడ్డాయని.. రెండు కాళ్లు పోయి మూడో కాలు వచ్చిందని.. చూపు మందగించిందని.. శరీరం సత్తువ కోల్పోయిందని.. 50 ఏళ్ల వయసు నుంచి 60 ఏళ్ల వయసు వచ్చేసిందని ఆ పాట పాడుతున్న మహిళలు పేర్కొన్నారు..సహజంగా ఈ పాటలో చంద్రన్న అనే ప్రస్తావన ఉండడంతో కొంతమంది కావాలని ఈ పాటను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు.. ఆ పాటను కావాలని ఓ పార్టీ నాయకులు ఈ స్థాయిలో విమర్శిస్తున్నారని నెటిజన్లు అంటున్నారు.. ఆ మహిళలు చంద్రన్న అనే పేరు ఒక రాజకీయ నాయకుడిని ఉద్దేశించి పాడలేదని.. కేవలం జనాలకు అర్థమవ్వడానికే పేరును ప్రస్తావించారని పేర్కొంటున్నారు. దానివల్ల జనాలకి ఈజీగా కనెక్ట్ అవుతుందని వారు భావించారు. కానీ కొంతమంది మాత్రం ఈ పాటకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. తమ రాజకీయ ప్రాబల్యం కోసం ఈ పాటను వక్ర భాష్యం చెబుతున్నారని నెటిజన్లు అంటున్నారు.ఆ మహిళలు ఓ భజన సంఘంలో పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. వారి వ్యవహార శైలి.. ధరించిన దుస్తులు.. పెట్టుకున్న బొట్లు.. భజన సంఘాన్ని ప్రతిబింబిస్తున్నాయి. తమ భజన సంఘం ద్వారా వారు ఈ పాటలు పాడే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. వారు సమాజాన్ని మేల్కొల్పే ఉద్దేశంతో పాటలు పాడితే.. కొంతమంది మాత్రం పనిగట్టుకొని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు.. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతమైన చర్చకు దారితీస్తోంది. ఇదే సమయంలో వీక్షణలు సొంతం చేసుకుంటున్నది

# స్పోర్ట్స్ న్యూస్

## టెస్ట్ రిటైర్మెంట్‌పై తొలిసారి మౌనం వీడిన విరాట్ కోహ్లీ..! గడ్డానికి రంగేస్తున్నానంటూ..!

టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ కావాలనే తన నిర్ణయంపై తొలిసారి విరాట్ కోహ్లీ తొలిసారి స్పందించాడు. ఈ నెల లండన్‌లో యువరాజ్ సింగ్ నిర్వహించిన ఛారిటీ కార్యక్రమంలో విరాట్ పాల్గొన్నాడు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ విరాట్ రిటైర్మెంట్ ప్రకటన అభిమానులతో పాటు క్రికెట్ విశ్లేషకులను సైతం షాక్‌కు గురి చేసింది. 36 ఏళ్ల వయసున్నా ఫిట్‌గా ఉన్న క్రికెటర్లలో ఒకడు. ఇంకా చాలా సంవత్సరాలు ఆడగలడని చాలామంది క్రికెట్ పండితులు పేర్కొంటారు. టెస్ట్ క్రికెట్ మరో పదివేల పరుగులు చేయగల సత్తా విరాట్‌కు ఉందని విశ్వసిస్తారు. ఈ వెంట్‌కు హోస్ట్‌గా వ్యవహరించిన గౌరవ్ కపూర్ విరాట్‌ను స్టేజీపైకి ఆహ్వానించారు. మైదానంలో చాలామంది విరాట్‌ను మిస్ అవుతున్నారని.. ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించాడు. విరాట్ మాట్లాడుతూ తన వయసే రిటైర్మెంట్‌లో కీలక పాత్ర పోషించిందని చెప్పాడు. 'నేను రెండు రోజుల కిందట నా గడ్డానికి రంగు వేసుకున్నాను. మీరు ప్రతి నాలుగు రోజులకు ఒకసారి మీ గడ్డానికి రంగు వేసుకునే సమయం వచ్చిందంటే రిటైర్మెంట్ పలకాల్సిన సమయం వచ్చిందని అర్థం' అంటూ అందరినీ నవ్వించాడు విరాట్. ఈ సందర్భంగా విరాట్ మాజీ కోచ్ రవిశాస్త్రికి ధన్యవాదాలు తెలిపాడు. టెస్ట్ కెరియర్‌ను తీర్చిదిద్దడంలో శాస్త్రి కీలకపాత్ర పోషించారని, ఆయన లేకుంటే టెస్ట్ క్రికెట్‌లో తాను ఏమీ సాధించలేకపోయేవాడనని చెప్పుకొచ్చాడు. యువరాజ్‌తో తన స్నేహంపై స్పందిస్తూ.. హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్ వంటి సీనియర్ ఆటగాళ్లతో పాటు భారత జట్టులో కొత్తగా ఉన్నప్పుడు యువరాజ్ తనకు ఎంతగానో సహాయం చేశాడని గుర్తు చేసుకున్నాడు.'మేం మైదానం లోపల, వెలుపల చాలా మంచి సంబంధాలున్నాయి. భారతదేశం తరపున ఆడడం మొదలుపెట్టినప్పుడు యూవీ పా, భజ్జీ, జాక్ తనకు అండగా నిలిచారు' అని తెలిపాడు. క్యాన్సర్‌తో పోరాడి కోలుకున్న తర్వాత కటక్‌లో ఇంగ్లండ్‌తో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి పునరాగమనం చేశాడని, ఆ సమయంలో తాను కెప్టెన్' అని గుర్తు చేసుకున్నాడు. ఆ రోజు నా బాల్యంలోకి వెళ్లి నేను మళ్లీ క్రికెట్ చూసినట్లుగా అనిపించిందని విరాట్ పేర్కొన్నారు. యువరాజ్‌పై ప్రేమ, గౌరవం ఉందని చెప్పాడు. ఈ కార్యక్రమంలో హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, దిగ్గజ ఆటగాళ్లు సచిన్ టెండుల్కర్, బ్రియాన్ లారా, కెవిన్ పీటర్సన్, డారెన్ గోఫ్, మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. రోకో రిటైర్మెంట్ నేపథ్యంలో టీమిండియా యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింగి. హెడింగ్లీ మ్యాచ్‌లో ఓటమిపాలైనా.. ఎడ్జ్‌బాస్టన్‌లో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది.



## 4 ఏళ్ల తర్వాత రీఎంట్రీ.. మూడో టెస్ట్‌కు ఒక్క మార్పుతో ఇంగ్లండ్!



ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో రెండో టెస్ట్ ఓడిన ఇంగ్లండ్.. మరో మ్యాచ్‌కు సిద్ధమైంది. గురువారం నుంచి లార్డ్స్ వేదికగా జరగనున్న మూడో టెస్ట్‌లో టీమిండియాతో అమీతుమీ తేల్చుకోనుంది. విజయంతో ఈ సిరీస్‌ను ప్రారంభించిన ఇంగ్లండ్.. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో ఘోర పరాజయం చవిచూసింది. ఈ సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. దాంతో లార్డ్స్ టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టెస్ట్‌లో విజయం సాధించి మళ్లీ గెలుపు బాట పట్టాలనే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. ఈ క్రమంలోనే తమ తుది జట్టు ఒకే ఒక మార్పు చేసింది. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తుది జట్టులోకి వస్తున్నట్లు ప్రకటించింది. జోష్ టంగ్ స్థానంలో జోఫ్రా ఆర్చర్ బరిలోకి దిగుతాడని పేర్కొంది. గస్ అట్కిన్సన్ రీఎంట్రీ ఇస్తాడని ప్రచారం జరిగినా.. అందులో వాస్తవం లేదని విషయం స్పష్టమైంది. ఈ మేరకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు బుధవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. సుమారు నాలుగేళ్ల తర్వాత జోఫ్రా ఆర్చర్ టెస్ట్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నాడు. అతను తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను 2021 ఫిబ్రవరిలో అహ్మదాబాద్ వేదికగా భారత్‌తో ఆడాడు. ఆ తర్వాత వరుస గాయాలతో సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరమయ్యాడు. జోఫ్రా ఆర్చర్ రాకతో ఇంగ్లండ్ పేస్ బలం పెరగనుంది. తొలి రెండు టెస్ట్‌ల తరహాలోనే మ్యాచ్‌కు 24 గంటల ముందే ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించడం గమనార్హం.

ఇంగ్లండ్ తుది జట్టు:జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్, జెమీ స్మిత్(కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, షోయబ్ బషీర్.

## లార్డ్స్ టెస్ట్‌లో టీమిండియా అతన్ని ఆడించాలి: కెవిన్ పీటర్సన్

ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్‌లో టీమిండియా మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలనే డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది. ఇంగ్లండ్ పర్యటన ఆరంభం నుంచే కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలనే వాదనలు వినిపిస్తున్నా.. బ్యాటింగ్ డెప్త్ కోసం టీమిండియా మేనేజ్‌మెంట్ అతన్ని ఆడించడం లేదు. తొలి టెస్ట్‌లో ఓడిన టీమిండియా రెండో టెస్ట్‌లో గెలిచి ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 1-1తో సమంగా నిలిచింది. గురువారం నుంచి లార్డ్స్ వేదికగా మూడో టెస్ట్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లోనైనా కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు. ఎడ్జ్‌బాస్టన్‌లో టీమిండియా గెలిచినా.. బౌలింగ్‌లో వేరియేషన్ మిస్సైందని, కుల్దీప్‌ను తీసుకుంటే జట్టు బౌలింగ్ విభాగం మరింత బలంగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తొలి రెండు టెస్ట్‌లు ఆడిన జడేజా బ్యాట్‌తో రాణించినా.. బౌలింగ్‌లో విఫలమయ్యాడు. రెండో టెస్ట్ వాషింగ్టన్ సుందర్ సైతం బ్యాట్‌తో రాణించినా బంతితో చేతులెత్తేసాడు. ఈ క్రమంలోనే స్పెషలిస్ట్ లెఫ్టార్మ్ స్పిన్నర్ అయిన అయిన కుల్దీప్ యాదవ్ తీసుకోవాలని డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ కూడా కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించాడు.'కుల్దీప్ యాదవ్‌ను ఆడించడం టీమిండియాకు ముఖ్యం. ఈ సిరీస్‌లో భారత్ ఒక మ్యాచ్ ఓడి.. మరో మ్యాచ్ గెలిచింది. అయితే ఆ జట్టు బౌలింగ్‌లో కొంత వేరియేషన్ మిస్సైంది. ముఖ్యంగా స్పిన్నర్లు వికెట్లు తీయలేక తడబడ్డారు. ఆ సమస్యను కుల్దీప్ యాదవ్‌తో అధిగమించవచ్చు. ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా కుల్దీప్ యాదవ్‌తో నేను చాలా సమయం గడిపాను. ఇంగ్లండ్ కండిషన్స్‌లో బౌలింగ్ చేయడం గురించి సుదీర్ఘంగా చర్చించాను. వ్యూహాల గురించి చెప్పాను. ఎలా, ఎక్కడ బౌలింగ్ చేయాలనే విషయంపై కూడా మాట్లాడాను. అతను ఆడితే బాగుంటుంది. అతనికి బౌలింగ్ చేయడం.. వికెట్లు తీయడం అంటే చాలా ఇష్టం. నా ఆటగాళ్లు ఆడాలని నేను కోరుకుంటా. వారు బెంచ్‌పై కూర్చోవడం నాకు నచ్చదు.'అని కెవిన్ పీటర్సన్ చెప్పుకొచ్చాడు.



## అనుష్కాతో కలిసి వింబుల్డన్ మ్యాచ్‌ను తిలకించిన కోహ్లీ.. ఆ కోర్టులోనే అవ్నీత్ కౌర్ !





లండన్: క్రికెటర్ విరాట్ కోహ్లీ అనుష్కా శర్మ.. ఇద్దరు కలిసి ఇటీవల వింబుల్డన్ మ్యాచ్ వీక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న ఆ టోర్నమెంట్‌లో.. అలెక్స్ డీ మినార్‌తో జోకోవిచ్ ఆడిన మ్యాచ్‌ను చూసేందుకు ఆ జంట వెళ్లింది. స్టాండ్స్‌లో అనుష్కా శర్మ, కోహ్లీ కూర్చున్న ఫోటో ఒకటి రిలీజైంది. అయితే అదే మ్యాచ్‌లను నటి అవ్నీత్ కౌర్ కూడా తిలకించింది. ఆమె తన ఇన్‌స్టా స్టోరీస్‌లో వింబుల్డన్ ఫోటోలను పోస్టు చేసింది. దీంటో ఇంటర్నెట్‌లో ట్రోలర్స్ చెలరేగిపోతున్నారు. అలెక్స్‌ను ఓడించిన జోకోవిచ్ ఈజీగా క్వార్టర్స్‌కు వెళ్లాడనని, కానీ అసలైన మ్యాచ్ మాత్రం స్టాండ్స్‌లో జరుగుతున్నట్లు కొందరు కామెంట్ చేశారు. ప్రేక్షకుల గ్యాలరీ నుంచి మ్యాచ్‌ను తిలకిస్తున్నట్లు రిలీజైన ఫోటోలో అనుష్కా కాస్త సీరియస్‌గా ఉంది. ఇటీవల అవ్నీత్ కౌర్ ఇన్‌స్టా ఫోటోకు లైక్ కొట్టిన విరాట్ కోహ్లీ ఇరకాటంలో పడ్డ విషయం తెలిసిందే. మే నెలలో ఈ ఘటన చోటుచేసుకున్నది. సోషల్ మీడియాలో అది రచ్చగా మారింది. తొలుత అవ్నీత్ కౌర్ ఫోటోను లైక్ చేసిన కోహ్లీ, ఆ తర్వాత అన్‌లైక్ చేశాడు. తానేమీ లైక్ కొట్టలేదని, అది అల్గరిథమ్ తప్పిదమని తప్పించుకున్నాడు. వింబుల్డన్ సెంటర్ కోర్టులో జరిగిన మ్యాచ్ గురించి మాత్రం ఇంటర్నెట్ యూజర్లు కొత్త కామెంట్లు చేశారు. అనుకోకుండా జరిగిందే కావొచ్చు కానీ, ఈ ట్విస్ట్ ఎవరూ ఊహించలేదన్నారు. వింబుల్డన్ మ్యాచ్ చూసిన అవ్నీత్ కౌర్ ఫోటో బయటకు రాగానే నెటిజన్లు మీమ్స్‌తో రెచ్చిపోయారు. ఇది అల్గరిథమ్ తప్పిదమేనా అని రాసుకున్నారు.

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటిన గిల్.. ఏ స్థానంలో నిలిచాడంటే..



ఐసిసి తాజాగా టెస్ట్ ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. ఈసారి ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు తమ సత్తా చాటారు. ముఖ్యంగా భారత టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన శుభ్‌మాన్ గిల్ తాజా ర్యాంకింగ్స్‌లో అదరగొట్టాడు. తొలి టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ, రెండో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతో చెలరేగిన గిల్ 15 స్థానాలు మెరుగుపరుచుకొని.. తాజా ర్యాంకింగ్స్‌లో 807 పాయింట్లతో ఆరో స్థానంలో స్థిరపడ్డాడు. గిల్‌తో పాటు యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ నాలుగో స్థానం, వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఎనిమిదో స్థానంలో నిలిచారు. ఇక తాజా ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ నెం.1 ర్యాంకును కైవసం చేసుకున్నాడు. రెండో టెస్ట్‌లో సెంచరీతో చెలరేగిన బ్రూక్ జో రూట్‌ను 886 పాయింట్లతో వెనక్కి నెట్టి ప్రపంచ నెం.1 టెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక రెండో టెస్ట్‌లో బ్రూక్‌తో పాటు అద్భుత ప్రదర్శన చేసిన జేమీ స్మిత్ 753 పాయింట్లో పదో స్థానంలో నిలిచాడు. మరోవైపు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు జరగలేదు. 898 పాయింట్లతో జస్ప్రీత్ బుమ్రా నెం.1 ర్యాంకులో ఉండగా.. సఫారీ బౌలర్ కగిసో రబాడా 851 పాయింట్లతో 2వ స్థానంలో నిలిచాడు. ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా మొదటి స్థానంలో ఉన్నాడు.

## విధ్వంసకర బౌలింగ్.. స్టంప్ ఇలా విరగడం ఎప్పుడూ చూసుండరూ..

క్రికెట్‌లో పేసర్లు తమ బౌలింగ్‌తో స్టంప్‌లను ఎగరవేయడం సాధారణంగా జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో అతి వేగంతో వచ్చిన బంతి కారణంగా అవి అడ్డంగా విరిగిపోతుంటాయి కూడా. అయితే ఓ మ్యాచ్‌లో వికెట్ ఏకంగా నిలువుగా చీలిపోయింది. ఇలాంటి ఘటనలు క్రికెట్‌లో చాలా అరుదుగా జరుగుతాయి. ఇంగ్లండ్‌లో జరుగుతున్న టి-20 బ్లాస్ట్‌లో ఇలాంటి ఘటన జరిగింది. ఈ లీగ్‌లో భాగంగా జూలై 8వ తేదీన సోమర్‌సెట్, ఎసెక్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో సోమర్‌సెట్ బౌలర్ రిలే మెరిడిత్ (ఖీతిశ్రీవఎ ఓవతీవటతిబిష్త్ర) విధ్వంసకర బౌలింగ్ చేశాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో ఎసెక్స్ ఓపెనర్ కైల్ పెప్పర్‌ను మెరిడిత్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో స్టంప్ నిలువుగా చీలింది. మెరిడిత్ ఈ సందర్భాన్ని చాలా ఎంజాయ్ చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సోమర్‌సెట్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేసింది. టామ్ కోహ్లెర్ 39 బంతుల్లో 90 పరుగులు చేశాడు. అనంతరం భారీ లక్ష్య చేధనకు దిగిన ఎసెక్స్‌కు సోమర్‌సెట్ బౌలర్లు చుక్కలు చూపించారు. మ్యాట్ హెన్రీ 4, మెరిడిత్ (ఖీతిశ్రీవఎ ఓవతీవటతిబిష్త్ర) 2, ఓవర్టన్ 2 వికెట్లు తీయడంతో 14.1 ఓవర్లలో ఎసెక్స్ ఆలౌట్ అయింది. దీంతో సోమర్‌సెట్ 95 పరుగుల తేడాతో విజయం సాధించింది.



# చర్మ సమస్యలతో జాగ్రత్త!

స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లే పిల్లల్లో చర్మ సమస్యలు.. ముఖ్యంగా గజ్జి, తామర తరచుగా కనబడుతుంటాయి. దీనికి ప్రధాన కారణం వ్యక్తిగత పరిశుభ్రత లోపించటం. ప్రస్తుతం హాస్టళ్లలో ఉండటం.. లేదంటే నలుగురైదుగురు కలిసి అద్దెగదుల్లో ఉండటం ఎక్కువైంది. తెలిసో తెలియకో చాలామంది ఒకరి వస్తువులు (సబ్బుల వంటివి) మరొకరు వాడుకుంటుంటారు. ఒకరి దుస్తులు మరొకరు వేసుకుంటుంటారు. దీంతో ఎవరికైనా గజ్జి, తామర వంటి సమస్యలుంటే ఇతరులకూ వ్యాపిస్తాయి. అమ్మాయిల్లో పేల సమస్య కూడా ఎక్కువే. కాబట్టి జాగ్రత్తగా ఉండటం అవసరం.గజ్జి దీని బారినపడ్డవారిలో చేతి వేళ్ల మధ్య, గజ్జల్లో, తొడల్లో, జననాంగ భాగాల్లో సన్నటి కురుపులు బయలుదేరతాయి. ఇది దురదతో తీవ్రంగా వేధిస్తుంది. రాత్రిపూట దురద మరింత ఎక్కువగా ఉండటం దీని ప్రత్యేకత. గజ్జితో బాధపడేవారికి పర్‌మెత్రిన్ లోషన్ బాగా ఉపయోగపడుతుంది. దీన్ని ఒళ్లంతా రాసుకోవాలి. శరీరంలో ఒక్క చోట గజ్జి ఉన్నా కూడా మెడ నుంచి కాళ్ల వరకు అంతటా రాసుకోవాలి. దీన్ని 12 గంటల సేపు అలాగే ఉంచుకొని.. తర్వాత శుభ్రంగా స్నానం చేయాలి. అలాగే ఆరోజు వేసుకున్న దుస్తులన్నింటినీ గంటసేపు వేడి నీటిలో నానబెట్టి ఉతుక్కోవాలి. పర్‌మెత్రిన్ పూత మందు ఒంటికి రాసుకున్నా పైకేమీ కనబడదు, వాసన కూడా రాదు. కాబట్టి బయటి వాళ్లకు తెలిసే అవకాశమేమీ లేదు. కొందరికి దురద తగ్గటానికి యాంటీహిస్టమిన్ మందులు అవసరపడొచ్చు. ఒకవేళ కురుపులు చీము పట్టి ఇన్‌ఫెక్షన్ తలెత్తితే యాంటీబయోటిక్స్ కూడా వాడాల్సి ఉంటుంది. నివారణ హాస్టళ్లలో ఉండే అమ్మాయిల తలలో పేలు పడటం తరచుగా చూసేదే. ఇవి దువ్వెనలు, తువ్వాళ్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంటాయి. పేలకు పర్‌మత్రిన్ లోషన్ బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తల పొడిగా ఉన్నప్పుడే రాసుకోవాలి. వెంట్రుకల కుదుళ్ల వరకూ అంటుకునేలా మందు రాసుకొని.. తలకు గుడ్డ చుట్టుకోవాలి. గంటసేపు అలాగే ఉంచి.. తర్వాత మామూలు షాంపూతో తలస్నానం చేయాలి. వెంట్రుకలు తడిగా ఉన్నప్పుడే పేల దువ్వెనతో తల దువ్వుకోవాలి. ఇది చాలా కీలకం. దీంతో పేల గుడ్లు పడిపోతాయి. లేకపోతే గుడ్లు అలాగే ఉండి మళ్లీ మళ్లీ పేలు వచ్చే అవకాశముంది. ఇలా పదిహేను రోజులకు ఒకసారి చొప్పున రెండు సార్లు మందు రాసుకుంటే సరిపోతుంది. కొందరికి పేలతో తలలో పుండ్లు పడొచ్చు. అలాంటివాళ్లు యాంటీబయోటిక్ మందులు వాడాల్సి ఉంటుంది. తామర దీనికి మూలం ఫంగస్ ఇన్‌ఫెక్షన్. ఇది గజ్జల్లో, తొడల మీద రెండు వైపులా అర్ధచంద్రాకారంలో విస్తరించి తామరాకు మాదిరిగా కనబడుతుంటుంది. ఒకరి దుస్తులు ఒకరు వాడుకోవటం, దుస్తులు కలిపి ఉతకటం, కలిపి ఆరేయటం ద్వారా ఇది వ్యాపిస్తుంది. ఫంగస్ బీజకణాలు దుస్తుల్లో చాలాకాలం అలాగే ఉండిపోతాయి. దుస్తులను వేడి నీటితో ఉతికితేనే ఇవి చనిపోతాయి. మనం చాలావరకు దుస్తులను చన్నీళ్లతోనే ఉతుకుతుంటాం. అందువల్ల తామరతో బాధపడేవారు వేసుకునే దుస్తులను మరొకరు వేసుకుంటే ఇతరులకూ వ్యాపిస్తుంది. దీని బారినపడ్డవారికి క్లోట్రైమజాల్, మైకోనజాల్, కీటోకొనజాల్ పూతమందులతో మంచి ఉపశమనం లభిస్తుంది. వీటిని తామర ఉన్నచోట రోజుకు రెండు సార్ల చొప్పున మూడు నెలల పాటు రాసుకోవాలి. చాలామంది ఒకట్రెండు రోజులు వాడి చర్మం నున్నగా అవగానే మానేస్తుంటారు. ఇది తప్పు. కంటికి కనబడనంత మాత్రాన తామర పూర్తిగా తగ్గినట్టు కాదు. ఫంగస్ క్రిములు చర్మం పొలుసుల్లో చాలాకాలం జీవించి ఉంటాయి. కనీసం మూడు నెలలు పూత మందులు వాడితేనే సమస్య పూర్తిగా నయమవుతుంది. కొందరికి గోళ్లకు, వెంట్రుకలు కూడా తామర వ్యాపిస్తుంటుంది. అలాంటప్పుడు గ్రీజోఫల్విన్, టెర్బినఫిన్, ఇట్రకోనజోల్ వంటి మాత్రలూ వేసుకోవాల్సి ఉంటుంది.

# పెరుగన్నింటికీ మంచిది



ఎన్ని కూరలు వేసుకొని అన్నం తిన్నా చివరలో పెరుగన్నం తినకపోతే భోజనం చేసినట్లే అనిపించదు. అంతగా మన దైనందిన ఆహారంలో భాగంగా మారిన పెరుగు గురించిన కొన్ని విశేషాలు... అన్నంలో కలిపి తిన్నా, పెరుగు మాత్రమే తిన్నా... కచ్చితంగా రోజుకి రెండుసార్లు పెరుగు తినాల్సిందే అంటున్నారు పోషకాహార నిపుణులు. అయితే బరువు తగ్గాలనో, నిద్ర వస్తుందనో చాలామంది మానేస్తుంటారు. కానీ రోజూ పెరుగు తినేవాళ్లకి బీపీ వచ్చే అవకాశం తక్కువంటారు నిపుణులు. అంతేకాదు పెరుగు బాగా తినడం వల్లే ఎక్కువకాలం ఆరోగ్యంగా జీవిస్తారనే వాదనా లేకపోలేదు. పెరుగులో లాక్టో బాసిల్లస్, స్ట్రెప్టోకాకస్ వంటి భిన్న జాతులకు చెందిన ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉంటాయి. పాలతో పోలిస్తే పెరుగులోని క్యాల్షియం ఒంటికి పట్టి డి-విటమిన్ తయారీకి తోడ్పడుతుంది. అందుకే ఆస్టియోపారోసిస్‌తో బాధపడేవాళ్లకి పెరుగు ఎంతో మేలు. ఎసిడిటీతో బాధపడేవాళ్లకి పాలకన్నా పెరుగే మంచిది. బి12 ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని, నాడీవ్యవస్థ పనితీరుని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా పిల్లలకూ వృద్ధులకూ ఇది ఎంతో మంచిది. పెరుగు త్వరగా అరిగిపోతుంది. మలబద్ధకం, డయేరియా, పేగు క్యాన్సర్, మొలలు వంటి వ్యాధులు రాకుండా కాపాడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అందుకే పెరుగు, తేనె మిశ్రమాన్ని ఒకప్పుడు మంచి ఆహారంగా తీసుకునేవారు. పెరుగులో విటమిన్-ఎ, ఇ, సి, బి2, బి6, బి12 విటమిన్లూ, క్యాల్షియం, సోడియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, అయొడిన్ వంటి ఖనిజాలూ, లాక్టోజ్ చక్కెరలూ, కొవ్వు ఆమ్లాలూ ఇలా ఎన్నో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.

# అజీర్తికి కొత్తిమీరతో పరిష్కారం



కొత్తమీరతో కూరలకు మంచి రుచి వస్తుంది. అంతేకాదు, కొత్తిమీరను అలాగే నేరుగా కూరగా చేసుకున్నా లేదా పచ్చడిగా చేసుకుని తిన్నా బాగుంటుంది. ఇంకా ఏఏ ప్రయోజనాలు ఉన్నాయంటే .. అజీర్తిని నివారించడంలో కొత్తిమీర చక్కగా పనిచేస్తుంది. కొత్తిమీర జ్యూస్‌ను ఉదయాన్నే పరగడుపునే తాగితే జీర్ణ సమస్యలైన గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం తగ్గుతాయి. కొత్తిమీర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల శరీరం శుభ్రమవుతుంది. శరీరంలో ఉండే విష, వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. జ్వరం వచ్చిన వారు కొత్తిమీర జ్యూస్ తాగితే ఫలితం ఉంటుంది. కొత్తిమీరలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు అన్నిరకాల జ్వరాలను తగ్గిస్తాయి. జీర్ణకోశంలో గ్యాస్ ఉత్పత్తి కానివ్వదు. సులభంగా మూత్ర విసర్జన జరిగేట్టు చేసి, కిడ్నీల ఆరోగ్యానికి కొత్తిమీర దోహదపడుతుంది. కొత్తిమీర జ్యూస్ తీసుకోవడం వల్ల విటమిన్ ఎ, బి1, బి2, సి లభిస్తాయి. ఐరన్ లోపంతో బాధపడుతున్న వారు కొత్తిమీర జ్యూస్‌ను తాగితే ఫలితం ఉంటుంది. కొత్తిమీర టీ తాగితే రక్తంలో కొలెస్ట్రాల్, లిపిడ్ లెవల్స్ తగ్గుతాయి. యువతులలో హార్మోన్లు సరిగ్గా పనిచేస్తాయి.

# అర్థం చేసుకుంటేనే ఆనందం




ఆమె పేరు శ్రావణ్య. అతని పేరు శరత్. శరత్‌కు ఒక చెల్లెలు. మొదటి నుండి ఉత్తమ విద్యార్థి. ఆ ప్రతిభే అతనికి మంచి పేరుగల కంపెనీలో ఉన్నతోద్యోగం వచ్చేలా చేసింది. శ్రావణ్యకు ఒక అక్క. శ్రావణ్య చిన్నమ్మాయి కావడంతో ఆమె మీద అమ్మమ్మ, అమ్మ, అక్క ప్రభావం ఎక్కువ. ఆమె ఏదంటే అది జరిగిపోయేది. అలా చిన్నప్పటి నుండి అలవాటైన శ్రావణ్య పెద్దయినా పోలేదు. తన ధోరణి పెళ్లయ్యాక కొనసాగాలని అనుకుంది. కానీ అక్కడ భర్త, అతని కుటుంబం వాళ్ల అభిప్రాయాలు చెప్పి, జరగాలనేటప్పటికీ శ్రావణ్య సహించకపోయేది. ఈ పరిస్థితి మొదటిలోనే అనుభవంలోకి వచ్చి, ఉక్కిరిబిక్కిరి అయ్యింది. పెళ్లయిన కొత్తలోనే వీరు చెప్పేది వారికి నచ్చేది కాదు.. వారు చెప్పేది వీరికి నచ్చేదికాదు. పెళ్లికి ముందు అనుకున్న బంగారం, డబ్బు విషయంలో ఇరువైపులా ఇచ్చిపుచ్చుకోవడంలో జాప్యం జరిగింది. దీనికి కారణాలు పెళ్లయ్యేలోపు జరిగిన ప్రహసనాలే. అవి పెళ్లికూతురు చీర రేటు దగ్గర నుండి ఆడపడుచుకు ఇస్తానన్న లాంఛనాలు వరకూ ఉన్నాయి. ఆ తర్వాత జరిగినవి కూడా చిన్న చిన్న విషయాలే.. శ్రావణ్య అత్తగారు 'గిన్నెలు తోమడానికి లిక్విడ్ వాడటమూ తెలియదా?' అంటే.. 'నేను సబ్బే వాడతా'నంటూ శ్రావణ్య సమాధానం. 'ఇల్లంతా శుభ్రంగా ఉంచుకోకపోతే ఎలా?' అన్న అత్తగారికి.. 'నాకు వీలైనప్పుడు చేసుకుంటా!' అన్న సమాధానం.. ఇలా చిన్న చిన్న విషయాల్లోనే ఎక్కువగా గొడవలు అయ్యాయి. అలాగే ఆచార వ్యవహారాల విషయంలోనూ భేదాభిప్రాయాలు వచ్చాయి. శ్రావణి పక్కా సాంప్రదాయబద్ధంగా ఆచరించాలని చూస్తుంటే.. అత్తగారు అలాంటివేమీ ఆచరించక్కర్లేదనడం వారి మధ్య విభేదాలకు దారి తీసింది. శ్రావణికి అత్తగారి మీద ఒక రకమైన వ్యతిరేక భావన పెరుగుతూ వచ్చింది. శ్రావణి, శరత్ వీళ్లందరికీ దూరంగా మరో రాష్ట్రంలో కొత్త కాపురం పెట్టాలనుకున్నారు. ఆ సమయంలో కూడా శ్రావణి ముహూర్తం చూస్తే, అలాంటివేమీ లేదంటూ శరత్ పొయ్యి వెలిగించడం శ్రావణికి ఆక్షేపణగా అనిపించింది. ఆ తర్వాత ఇంటికొచ్చిన అత్తను, ఆడపడుచును వాళ్ల బట్టలు వాళ్లనే ఉతుక్కోమనడం, కూర నచ్చకపోతే వాళ్లనే వండుకోమనడం.. దానికి బాధ కలిగి, తల్లి, చెల్లి వెళ్లిపోవడం శరత్‌కు బాధ కలిగించింది. శ్రావణి ధోరణిని శరత్ జీర్ణించుకోలేక కోపోద్రిక్తుడవ్వడం మొదలైంది.. ఈ క్రమంలో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోతే, శరత్ అడ్డుకున్నాడు. అప్పటికి శ్రావణి గర్భవతి కూడా అయ్యింది. ఈ క్రమంలో ఆమె పుట్టింట్లో కొన్నిరోజులు ఉంటే మంచిదని అక్కడికి పంపాడు శరత్. కానీ వీళ్ల మధ్య దూరం రానురానూ పెరిగిపోయింది. ఏ విషయం మాట్లాడుకున్నా చివరకు డబ్బు, బంగారం, లాంఛనాలు ముందుకొచ్చేవి. అదే సందర్భంలో శ్రావణి ఆసుపత్రికి బావ బైక్ మీద వెళ్లడం సురక్షితం కాదనీ, ఇలాంటి సందర్భాల్లో ఆటోలో, తల్లిని వెంట తీసికెళ్లమని చెప్పాడు. 'నేను మా బావ బండిమీదే వెళతాను. నాకు బండిమీదే కంఫర్ట్' అంటూ సమాధానమిచ్చింది శ్రావణి. ఈ మొండితనం కొనసాగుతూనే ఉంది. కానీ శ్రావణి తను అనుకున్న పద్ధతుల్లోనే వ్యవహరిస్తుండేది. ఈ క్రమంలోనే పాప పుట్టింది. అప్పుడూ శరత్‌తో శ్రావణి, ఆమె కుటుంబం వ్యవహరించిన తీరు సహేతుకంగా లేదు. ఈ పరిస్థితుల్లో పాపను కనీసం వాట్సప్‌లో కూడా చూపించని పరిస్థితి వచ్చింది. దీంతో శరత్ 'ఐద్వా అదాలత్'కు వచ్చాడు. బాధ్యుల లేఖతో శ్రావణి తల్లిదండ్రులతో వచ్చింది. శ్రావణి: వాళ్లకు ఆడపడుచు కట్నం ఇవ్వలేదని కోపం. మా అత్తగారి జోక్యం ఎక్కువగా ఉంది. నేను సాంప్రదాయాలు పాటిస్తాను. అసలు అతను అంతా వాళ్లమ్మ చెప్పినట్లే చేస్తాడు. అలాంటి వాళ్లతో ఎలా ఉండగలను? శ్రావణి తల్లి పెళ్లయ్యిన దగ్గర నుండి జరిగినవి లిస్టు రాసుకుని తీసుకొచ్చింది. అందులో అన్నీ పెళ్లి తంతులో జరిగే చిన్న చిన్న పొరపచ్చాలే. బాధ్యులు ఏమన్నారంటే.. శ్రావణి మీద ఆమె కుటుంబంలోని వ్యక్తుల ప్రభావం బాగా ఉంది. ఆమె స్వంతగా ఒక నిర్ణయం తీసుకొనేలోపే వాళ్లమ్మగారు ఏమి చేయాలో చెప్తారు. అలాగే అత్తగారు అంటే ఒక విలన్ అనే అభిప్రాయం ఏర్పర్చుకుని, వ్యతిరేకతను వ్యక్తం చేస్తోంది. రెండు కుటుంబాలు రెండు వేర్వేరు నేపథ్యాల్లో ఉంటారు. కుటుంబ వ్యవహారాలు, వ్యక్తుల అభిప్రాయాల ప్రభావాల్లో పెరుగుతారు. వాటి నుండి వెంటనే విడగొట్టుకుని మనకు అనుకూలంగా ఉండాలని ఏ ఒక్కరు అనుకున్నా అది సరికాదు. ఒకరినొకరు అర్థం చేసుకోవడం, ఒకరివైపు నుండి ఒకరు ఆలోచించడం ప్రయత్నించాలి. అలాకాకుండా నేను, నా కుటుంబం, నా వాళ్లు, నేను అనుకున్నదే జరగాలి. నా వాళ్లే ముఖ్యం అనే ధోరణి భార్యాభర్తల్లో ఏ ఒక్కరికి కలిగినా విభేదాలకే తావిస్తాయి. అలాగే ఉన్నత విద్య అభ్యసించినా అది కెరీరిజంగానే ఉంటుంది తప్ప, తమ మధ్య సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకునేందుకు ఏమాత్రం తోడ్పడటం లేదు. విచక్షణగా ఆలోచించలేకపోవడమూ ఒక బలహీనతగా నేటి బంధాల్లో వ్యక్తమవుతుంది. దీనివల్లే బంధాలు బీటలు వారడానికి దారితీస్తుంది. శరత్ తప్పు ఒప్పు తెలుస్తున్నా దాన్ని విడమరిచి, నొప్పించక ఒప్పించలేని పరిస్థితి. ఒక్కోసారి అతనూ తన కుటుంబసభ్యుల ప్రభావాలకులోనై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఈ డబ్బు, లాంఛనాలు, సాంప్రదాయాలు పక్కనపెట్టేసి ఒకరి గురించి ఒకరు ఆలోచించండి.. ఒకర్నొకరు ప్రేమించుకోండి.. గౌరవించుకోండి. రెండు కుటుంబాల పట్ల బాధ్యతతో వ్యవహరించండి. కుటుంబాలు లేకుండా వ్యక్తులుగా మీ ఇద్దరూ లేరు. అదే సమయంలో నిర్ణయాలు తీసుకునే క్రమంలో ఎవరి ప్రభావాలకూ లోనుకావొద్దు. సొంతగా తార్కికంగా ఆలోచించడం నేర్చుకోవాలి. కుటుంబానికి సంబంధించి ఇద్దరూ కలిసి నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఇవ్వాలి. ఒకర్నొకరు ఒప్పించుకునేలా నిర్ణయాలు ఉండాలేగానీ, ఏ ఒక్కరూ ఒకరిపై పెత్తనం చేయడం సరికాదు. రెండు మూడు కౌన్సెలింగ్‌లు తర్వాత పాపతో శ్రావణి అత్తగారింటికి వెళ్లింది. అక్కడ నుండి వచ్చాక భర్త దగ్గరకు వెళ్లింది శ్రావణి. వేరే రాష్ట్రంలో ఉండటం వల్ల వారం వారం ఫోనులు చేస్తున్నారు. మధ్య మధ్యలో చిన్న చిన్న అభిప్రాయభేదాలు, ఎవరిది తప్పో బాధ్యులు వివరిస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరూ బాగున్నారు.

# బొమ్మలతో సందేశం

సుభాసిన్ నియోగి పేరు వింటే బొమ్మలకు ప్రాణం వస్తుంది. ఎందుకంటారా...?! ఎలాంటి సామాజికాంశమైన సున్నితంగా బొమ్మలాటతో చెప్పించగల నేర్పరి అతను. బొమ్మలాట అనగానే ఎప్పటి నుంచో సాంప్రదాయంగా వస్తున్న ఆటే కానీ నియోగి చేతుల్లో అవి ఉన్నతంగా రూపాంతరం చెందుతాయి. ఈ మధ్యనే అతను 35 అడుగుల పొడవున్న పెద్ద డ్రాగన్ బొమ్మను తయారుచేశాడు. దీనితో ఛత్తీస్‌ఘడ్‌లో భారతీయ ఆహారభద్రతా, ప్రమాణాల ప్రాధికార సంస్థ ద్వారా నిర్వహించిన స్వస్థ భారత్ యాత్రలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. దీన్ని పట్టుకోవడానికి ఏకంగా ఏడుగురు వాలంటీర్లు కావాల్సి వచ్చారంటే ఊహించండి నియోగి బొమ్మలతో ఎలాంటి ప్రయోగాలు చేస్తాడో! దీన్ని ఉపయోగించి ఆరోగ్యకరమైన ఆహారం అవసరం ఎలాంటిదో ప్రజలకు తెలియజేస్తున్నాడు. ఈ బొమ్మ చేసిందీ పర్యావరణానికి హాని కల్గించే వస్తువులతో మాత్రం కాదండోరు! వెదురుతో చేసిన బుట్టలు ఉపయోగించి, ఇంత పెద్ద డ్రాగన్‌ను రూపొందించాడు నియోగి. బొమ్మలంటే ఆషామాషీ కాదు ఈ బొమ్మల్ని చేయడానికి చాలా శ్రమతో పాటు భౌతికశాస్త్రం, గణితం కూడా అవసరమవుతుంది. 8-10 అడుగుల బొమ్మను గాలి వీస్తున్న నది పక్కనే ఉంచి, 450 మంది చూసే విధంగా నిలబెట్టాలంటే అంత సులువేమీ కాదు. పాటు దాని భద్రత కూడా అంతే ముఖ్యం. ఇంత శ్రమ చేయబట్టే నియోగి ఉత్తమ ప్రదర్శనలు ఇస్తున్నాడు. ఛత్తీస్‌ఘడ్‌లోని పిఎన్‌ఎ-ది పప్పెట్ థియేటర్‌కు నియోగి అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నాడు. ఇతను పెద్దపెద్ద బొమ్మలను తయారుచేయడంలో ప్రావీణ్యం సాధించాడు. వేదికలను రూపొందించడంలోనూ ప్రత్యేకత ఉంది తనకు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎన్ని ప్రదర్శనలో ఇచ్చి ఔరా! అనిపించుకున్నాడు. సామాజికాంశాలే ప్రత్యేకం నియోగి ఇచ్చే ప్రదర్శనల్లో ప్రముఖంగా సామాజికాంశాలు ముడిపడి ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ, నగరాల్లో స్త్రీల భద్రత, కట్నం వేధింపులు, మహిళలపై అకృత్యాలు, క్యాన్సర్ అవగాహన మొదలైన అంశాలతో ఇప్పటికి కొన్ని ప్రదర్శనలు చేశారు. వీటికోసం వివిధ రకాల బొమ్మలను పెద్దవిగా రూపొందిస్తూ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తాడు.

# ఈజీ ఫ్రూట్‌ప్యాక్స్



పండ్లు ఆరోగ్యాన్నివ్వడవే కాదు... అందాన్ని పెంచడంలోనూ తోడ్పడుతాయి. అందుకే ఈ ఫేస్‌ప్యాక్స్... అరటి పండును తీసుకుని మెత్తటి గుజ్జుగా నలుపుకోవాలి. అందులోకి మూడు చుక్కల తేనె కలుపుకుని ముఖానికి మాస్క్ వేసుకుంటే మంచిది. ఇరవై నిమిషాలయ్యాక ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తే ముఖం మీదున్న జిడ్డు, ధూళి కణాలు తొలగిపోతాయి. మొటిమలు కూడా రావు. కేవలం టమోటోతో మాత్రమే ముఖానికి మాస్క్ వేసుకుంటే చాలు. ఇందులోకి ఎలాంటి అదనపు పదార్థాలు కలపాల్సిన పనిలేదు. టమోటోతో ముఖానికి మసాజ్ చేసుకుంటున్నప్పుడు అందులోని విత్తనాలు బ్రెష్‌లా పనిచేస్తాయి. బాగా మగ్గిన నల్లద్రాక్ష పండ్లను గుజ్జుగా చేసుకుని.. అందులోని విత్తనాలను పక్కన పడేయాలి. ఆ గుజ్జును ముఖానికి వేసుకోవాలి. అరగంట వరకు అలాగే ఉంటే.. తడి ఆరిపోతుంది. ఆ తరువాత శుభ్రం చేసుకోవచ్చు. బొప్పాయి గుజ్జుతోను ఇదే పనిచేయవచ్చు. అయితే మరీ పచ్చిది వాడకండి. అలాగని మాగిన పండు కూడా వాడొద్దు. మధ్యస్తంగా ఉండే బొప్పాయిలోని లోపలి గుజ్జు ముఖానికి రాసుకోండి .పదిహేను నిమిషాల తరువాత శుభ్రం చేసుకుంటే చక్కటి ఫలితం లభిస్తుంది. నారింజపండ్ల పల్ప్‌ను ఇలాగే ముఖానికి వేసుకోవచ్చు. ఇందులోని విటమిన్ సి ముఖాన్ని మరింత కాంతివంతం చేస్తుంది.

# అనుబంధాలను కాదంటే అధోగతి పాలు

సుమతికి ముగ్గురు అక్కలు. అందరికన్నా చిన్నది కావడంతో తండ్రికి ఆమె అంటే ఇష్టం. ముగ్గురు ఆడపిల్లలే అయినందున చిన్నబిడ్డకు ఇల్లరికం చేసుకోవాలనుకున్నాడు. బయటి సంబంధాలని కాదని అక్క కొడుకు సుమన్‌కు ఇచ్చి చేశాడు. సుమతిది తెలిసీ తెలియని వయసు. ఇంట్లో అందరూ చెప్పారని పెండ్లి చేసుకుంది. సుమన్ పెండ్లి అయిన కొన్నిరోజుల వరకు బాగానే ఉన్నాడు. అప్పటికే తాగుడు అలవాటున్న అతను పెండ్లి తర్వాత తన అలవాటు మానలేక పోయాడు. ఇల్లు, ఇల్లాలు, పిల్లలు ఏవీ అతని వ్యసనాన్ని ఆపలేకపోయాయి. ఇల్లరికం రమ్మని కాళ్లమీద పడితే.. 'నీకంటూ సంపాదన లేకున్నా ఇల్లు ఎలాగో ఒకలా నెట్టుకు వస్తున్నాను. నీవు ఇలా తాగితే ఎలా బతికేది? ఆరోగ్యం పాడైతే అప్పులు చేసి వైద్యం చేయించుకునే స్థితి లేదు. పిల్లల ముఖం చూసి అయినా తాగుడు మాను' అని ఎన్నోసార్లు చెప్పింది సుమతి. దాంతో రెచ్చిపోయిన సుమన్ 'నీవెంత? నీ బతుకెంత? నీ అయ్య ఇల్లరికం రమ్మని కాళ్లమీద పడితే సరే అని నిన్ను చేసుకుని జీవితాంతం బందీగా మారాను' అంటూ సుమతిని ఇష్టానుసారంగా కొట్టాడు. పిల్లలను కాలితో తన్నాడు. అడ్డు వచ్చిన ఆమె అమ్మనాన్న లను, తన తల్లిదండ్రులను కొట్టాడు. ఇది వాళ్లింటో ప్రతిరోజు జరిగే తంతుగా మారింది. ఇంకెప్పుడు తాగను.. సుమతి ఎంతో కష్టపడుతూ పిల్లలిద్దరినీ బడికి పంపిస్తుంది. ఒకరోజు పెద్దబిడ్డ 'నాన్నా! మందు తాగితే, చచ్చిపోతారంట. మా స్కూల్లో చెప్పారు. నువ్వు తాగొద్దు' అని తండ్రిని బతిమిలాడింది. 'నీ అమ్మ చెప్పిందా ఇలా చెప్పమని, రోజూ దాని బాధనే పడలేకపోతుంటే ఇప్పుడు నువ్వు చెప్పడానికి తయారయ్యావు..అంటూ పసిపిల్ల అని కూడా చూడకుండా విపరీతంగా కొట్టాడు. దాంతో ఆ అమ్మాయి భయపడిపోయింది. ఈ గొడవతో సుమతి పిల్లలిద్దర్నీ తీసుకుని తన అక్క ఇంటికి? వచ్చేసింది. కొన్నిరోజులకు సుమన్ వచ్చి 'ఇంకెప్పుడు తాగను.. ఇంటికి వచ్చేయి' అంటూ బతిమిలాడాడు. అక్కలు, బావలు నచ్చచెప్పడంతో సుమతి తిరిగి ఇంటికి వచ్చింది. అయితే 'నువ్వు మీ అత్తమామ ఇంట్లో కాకుండా వేరుగా ఇల్లు తీసుకుంటేనే వస్తాం.



# సినిమా




## మళ్లీ విలన్‌గా మారుతున్న యంగ్ హీరో!



అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా 'మందాడి'లో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. విభిన్నమైన కథలని ఎంచుకుంటూ వరుస విజయాల్ని తన ఖాతాలో వేసుకుంటున్నాడు యంగ్ హీరో సుహాస్. కథాబలమున్న సినిమాలతో నటుడిగా ప్రశంసలతో పాటు వరుస సక్సెస్‌లని సొంతం చేసుకుంటూ యంగ్ హీరోల రేసులో తనదైన పంథాలో దూసుకుపోతున్నాడు. షార్ట్ ఫిలింస్‌తో కెరీర్ ప్రారంభించి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరో ఫ్రెండ్ పాత్రలతో ఆకట్టుకుంటూ వచ్చిన సుహాస్ 'కలర్ ఫోటో'తో హీరోగా అరంగేట్రం చేయడం తెలిసిందే. కెరీర్ ప్రారంభం నుంచి కథాబలమున్న సినిమాలని ఎంచుకుంటూ హీరోగా తన ప్రత్యేకతని చాటుకుంటున్నాడు. రీసెంట్‌గా కీర్తిసురేష్‌తో కలిసి 'ఉప్పుకప్పురంబు' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సుహాస్ త్వరలో 'ఓ భామ అయ్యో రామ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రాము గోదాల దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమా జూలై 11న థియేటర్లలోకి రాబోతోంది. దీనితో పాటు మరో రెండు సినిమాలు 'కేబుల్ రెడ్డి', ఆనందరావు అడ్వెంచర్స్'లలో నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే సుహాస్ మరో సారి విలన్‌గా కనిపించడానికి రెడీ అయిపోయాడు. గతంలో 'హిట్2'లో సైకో విలన్‌గా నటించి ఆశ్చర్యపరిచిన సుహాస్ మరోసారి విలన్ అవతారం ఎత్తబోతున్నాడు. అది కూడా ఓ కమెడియన్ మూవీ కోసం. వివరాల్లోకి వెళితే.. 'విడుదలై' సినిమాతో హీరోగా మారిన తమిళ కమెడియన్ సూరి హీరోగా 'మందాడి' పేరుతో ఓ తమిళ మూవీ రూపొందుతోంది. ఇందులో సుహాస్ విలన్‌గా కనిపించబోతున్నాడు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన 'ఓ భామ అయ్యో రామ 'ప్రీ రిలీజ్ ఈవెంట్లో సుహాస్ వెల్లడించాడు. అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా 'మందాడి'లో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. అంతే కాకుండా ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న హీరోయిన్ మాళవిక తన స్నేహితుల క్రష్ అని తెలపడం విశేషం. ఇటీవల 'మందాడి' ఫస్ట్ లుక్‌ని విడుదల చేయడం దానికి ప్రేక్షకుల నుంచి భారీ స్థాయిలో ఆదరణ లభించడం తెలిసిందే. 'హిట్ 2'లో సైకో విలన్‌గా షాకింగ్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టిన సుహాస్ తమిళ మూవీ 'మందాడి'లోనూ అదే తరహాలో ఆకట్టుకుని శభాష్ అనిపించుకుంటాడేమో వేచి చూడాల్సిందే.




## ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేయలేను కంగనా రనౌత్.




కంగనా రనౌత్. ఈమె గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. ఎప్పుడూ ఏదొక వ్యాఖ్యలు చేస్తూ వివాదాల్లో నిలిచే కంగనా ఇప్పుడు తన వ్యాఖ్యలతో మరోసారి వార్తల్లో నిలిచారు. కంగనా రనౌత్ కేవలం బాలీవుడ్ నటి మాత్రమే కాదు, బీజేపీ ఎంపీ కూడా. హిమాచల్ ప్రదేశ్ లోని మండి లోక్‌సభ్ నియోజక వర్గం నుంచి ఎంపీగా గెలిచారు కంగనా. ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు తన రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తున్న కంగనా రీసెంట్ గా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొని తన రాజకీయ జీవితంపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాను రాజకీయాల్లో కంప్లీట్ గా సెటిలవలేదని, ఎంపీగా పోటీ చేసి గెలిచినప్పటికీ ఆ పదవిని, పొలిటికల్ లైఫ్ ను తాను ఆస్వాదించలేకపోతున్నట్టు కంగనా కామెంట్స్ చేశారు. రాజకీయ రంగం చాలా భిన్నమైనదని, అది తన నేపథ్యం కూడా కాదని, మహిళల హక్కులపై పోరాడిన తన దృష్టికి ప్రజలు తీసుకొస్తున్న సమస్యలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయని ఆమె తెలిపారు. తాను ఎంపీని అయినప్పటికీ ప్రజలు తన వద్దకు వచ్చి పంచాయితీ స్థాయి సమస్యలను చెప్తున్నారని, రోడ్లు, నాలాలు బాలేవని చెప్తుంటారని, తమ సమస్య రాష్ట్ర ప్రభుత్వం స్థాయిదని చెప్పినా వారు అర్థం చేసుకోవడం లేదని ఆమె తెలిపారు. పైగా మీ సొంత డబ్బును ఉ పయోగించి ప్రాబ్లమ్ ను సాల్వ్ చేయమని ప్రజలు అంటున్నారని కంగనా రనౌత్ అసహనం వ్యక్తం చేశారు. అదే సందర్భంగా మీరు పాలిటిక్స్ లో గొప్ప స్థాయికి వెళ్లాలనుకుంటున్నారా? ప్రధాని కావాలనే టార్గెట్ ఏమైనా ఉందా అనే ప్రశ్నకు కూడా ఆమె స్పందించారు. తాను ప్రధాని పదవికి సరిపోతానని అనుకోవడం లేదని, ఆ కోరిక కూడా లేదని, సామాజిక సేవ చేయడం తన నేపథ్యం కాదని, తాను పూర్తిగా ప్రజాసేవకు డెడికేట్ అయ్యే రకాన్ని కాదని, పైగా లగ్జరీని అనుభవించాలనే స్వార్థం కూడా తనకుందని ఇవన్నీ చూస్తూ దేవుడు తనను ప్రధాని చేయడని, అసలు ఆ భగవంతుడు ఏ ఉద్దేశంతో తనను రాజకీయాల్లోకి పంపాడో కూడా తెలియదని తెలిపిన కంగనా, ప్రజల కోసం లైఫ్ మొత్తాన్ని త్యాగం చేసే ఉద్దేశం తనకు లేదని వెల్లడించారు. ప్రస్తుతం కంగనా చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## షాలిని కంబ్యాక్ ఎప్పుడు..?



అర్జున్ రెడ్డి సినిమాతో సక్సెస్ కొట్టిన విజయ్ దేవరకొండ మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. ఐతే ఆ సినిమాలో హీరోయిన్ గా నటించిన షాలిని పాండే మాత్రం కెరీర్ లో సక్సెస్ అవ్వలేకపోయింది. షాలిని తెలుగులో కొన్ని సినిమాలు చేసినా ఆమెకు అంతగా క్రేజ్ రాలేదు. కాస్త బొద్దుగా మారడం సమస్య అయ్యిందని గుర్తించిన ఆమె స్లిమ్ గా మారి షాక్ ఇచ్చింది. ఐతే అలా మారినా కూడా అమ్మడికి ఛాన్స్ లు రావట్లేదు. షాలిని కంబ్యాక్ ఎప్పుడు ఇస్తుందా అని ఆమెని ఇష్టపడే ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అటు కోలీవుడ్, బాలీవుడ్ లో అమ్మడు చేసిన ప్రయత్నాలు కూడా వర్క్ అవుట్ కాలేదు. ముఖ్యంగా బాలీవుడ్ లో ఎలాంటి సినిమా అయినా, పాత్ర అయినా చేస్తూ వస్తుంది షాలిని కానీ ఎందుకో ఆమెకు అక్కడ లక్ కలిసి రావట్లేదు. టాలీవుడ్ పై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తుంది షాలిని. ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అందుకే షాలిని ఇక్కడ మళ్లీ ఫాం లోకి రావాలని, వరుస ఆఫర్లు అందుకోవాలని ట్రై చేస్తుంది. షాలిని పాండే తిరిగి సినిమా అవకాశాలు అందుకుంటే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే. పుష్ప లో శ్రీవల్లి ఛాన్స్ కోసమే షాలిని స్లిమ్ గా మారిందన్న టాక్ సోషల్ మీడియాలో నడుస్తుంది. ఆ వార్తల్లో నిజం ఎంతో తెలియదు కానీ పుష్ప శ్రీవల్లి ఛాన్స్ షాలిని అందుకుని ఉంటే సినిమా వల్ల ఆమెకు డబుల్ క్రేజ్ ఏర్పడేది. కానీ శ్రీవల్లిగా రష్మిక కూడా అదరగొట్టేసిన విషయం తెలిసిందే.సినిమాల్లో ఛాన్స్ లు రావడం అనేది చాలా కష్టం. హిట్ ఫాం లో ఉంటే ఏమో కానీ ఫ్లాపులు పడ్డాక తిరిగి అవకాశాలు దక్కించుకోవడం కష్టమే. సినిమాలు చేస్తూ ఫోటో షూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది షాలిని. మళ్లీ విజయ్ దేవరకొండ లాంటి హీరో సినిమాల్లో నటిస్తే కానీ షాలిని తిరిగి ఫాం లోకి వచ్చే అవకాశం ఉండదు. ఐతే విజయ్ షాలిని కాంబో సినిమా వచ్చే ఛాన్స్ ఉందా.. అర్జున్ రెడ్డి కాంబినేషన్ రిపీట్ చేస్తే ఆడియన్స్ చూస్తారా అన్నది తెలియాల్సి ఉంది. షాలిని పాండే మాత్రం ఏమాత్రం ఫోకస్ షిఫ్ట్ అవ్వకుండా టాలీవుడ్ లో ఛాన్స్ ల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది.

## ఆ స్టార్ హీరోయిన్ పాలిటిక్స్ లోకి రానుందా?



: సినీ ఇండస్ట్రీకి సంబంధించిన సెలబ్రిటీలు ఎప్పుడెలా మారుతారో ఎవరూ ఊహించలేరు. అప్పటివరకు డైరెక్టర్ గా ఉన్నవాళ్లు, హీరోలైపోతారు, హీరోలు నిర్మాతలు, డైరెక్టర్లవుతారు. హీరోయిన్లు కూడా అంతే. సక్సెస్ లో ఉన్నంత కాలం సినిమాలు చేసే హీరోయిన్లు ఆ తర్వాత కూడా లైమ్ లైట్ లో ఉండటానికి నిర్మాణం వైపు, బిజినెస్ లేదా ఇంకేదైనా రంగాల వైపు మొగ్గు చూపుతూ ఉంటారు. ఇప్పుడు మలయాళ ముద్దుగుమ్మ కీర్తి సురేష్ గురించి కూడా ఇదే డిస్కషన్స్ జరుగుతున్నాయి. చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన కీర్తి ముందు ఫ్యాషన్ డిజైనర్ అవాలనుకున్నారట. కానీ తర్వాత హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి పాన్ ఇండియా స్థాయిలో పలు సక్సెస్‌ఫుల్ సినిమాలను ఖాతాలో వేసుకున్నారు. ఇదు ఎన్నమాయం సినిమాతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన కీర్తి మొదటి సినిమాతోనే మంచి హిట్ ను అందుకుని ఆ తర్వాత స్టార్ హీరోయిన్ గా మారారు. నేను శైలజతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్ ఆ సినిమాతో తెలుగు ఆడియన్స్ లోనూ మంచి గుర్తింపును దక్కించుకున్నారు. ఆ తర్వాత సావిత్రి బయోపిక్ గా తెరకెక్కిన మహానటి సినిమాలో జీవించి ఏకంగా నేషనల్ అవార్డు అందుకున్న కీర్తి రీసెంట్ గా బేబీ జాన్ సినిమాతో బాలీవుడ్ లోకి కూడా ఎంట్రీ ఇచ్చారు. అయితే తన బాలీవుడ్ డెబ్యూ అనుకున్న ఫలితాన్ని అందుకోలేకపోయింది. మొన్నీ మధ్యనే తన ప్రియుడు ఆంటోనీని పెళ్లి చేసుకుని దాంపత్య జీవితంలోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్ కు పెళ్లి తర్వాత పెద్దగా ఆఫర్లు రావడం లేదు. ఓ వారం కిందట వచ్చిన ఉప్పు కప్పురంబు కూడా పెళ్లికి ముందు కమిటైన సినిమానే. అయితే సినిమా అవకాశాలు రాకపోయినా కీర్తి బిజీగానే ఉన్నారు. ఇటీవల కీర్తి ఓ ఈవెంట్ కోసం మధురై వెళ్లగా అక్కడ ఆమెను చూసి చాలా మంది టీవీకే టీవీకే అని దళపతి విజయ్ పెట్టిన పార్టీ పేరును కేకలేశారు. అయితే కీర్తిని చూసి ఫ్యాన్స్ అలా అరవడానికి పలు కారణాలున్నాయి. వీరిద్దరూ కలిసి గతంలో రెండు సినిమాలు చేశారు. ఆ సాన్నిహిత్యంతోనే గోవాలో జరిగిన కీర్తి పెళ్లికి కూడా విజయ్ హాజరయ్యారు. అభిమానులు అలా అరుస్తున్నప్పటికీ కీర్తి ఏమీ స్పందించకపోవడంతో ఆమెకు పాలిటిక్స్ పై ఇంట్రెస్ట్ ఉందని, త్వరలోనే ఆమె విజయ్ పార్టీ కండువా కప్పుకుంటుందని సోషల్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇదిలా ఉంటే తనకు రాజకీయాలపై ఎలాంటి ఆసక్తి లేదని కీర్తి ఓ సందర్భంలో తెలిపారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**